సంక్షేమం, అభివృద్ధి జోడెడ్లుగా పయనం

ఐటీ నుంచి ఎఐ రివల్యూషన్ దిశగా అడుగులు

రూ. 6.5 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం

గత ఐదేళ్ల పాలనలో అన్నీ అధ్వాన్న పరిస్థితులు

రాష్ట్రాన్ని గాడిలో పెట్టే ప్రయత్నాలు ముమ్మరం చేశాం

విశాఖ స్టీల్ ప్రైవేటీకరణను నిలువరించాం

పెనషన్లను నాలుగువేలకు పెంచి ఠంచన్‌గా ఇస్తున్నాం

బడ్జెట్ సమావేశాల్లో ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం



# సూపర్ సిక్స్‌తో ప్రజలకు మేలు

2వ పేజీలో...

- వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న దేశం
- ప్రపంచ బ్యాంక్ వ్యాఖ్యలను గుర్తు చేసిన ప్రధాని
- గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్‌లో ప్రధాని మోడీ



భోపాల్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి24: భారత్ మాటలకే పరిమితం కావడం లేదని, చేతల్లోను చూపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. భారత్ ఆర్థికరంగంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా కొనసాగు తోందని ప్రపంచ బ్యాంకు చెప్పిందని గుర్తుచేశారు.

2వ పేజీలో...

# భారత్ మాటలే కాదు.. చేతల్లో చూపిస్తున్నాం

## ప్రారంభమైన ఎపి అసెంబ్లీ సమావేశాలు



2వ పేజీలో...

### మొక్కుబడిగా హాజరై నిష్క్రమించిన జగన్

అమరావతి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి24 : ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం ఉదయం 10 గంటలకు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగించారు. అయితే జగన్ సహా వైకాపా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సభకు హాజరయ్యారు. వీరంతా గవర్నర్ ప్రసంగానికి అడ్డుతగులుతూ.. నినాదాలు చేశారు. ఐదు నిముషాలు నినాదాలు చేసిన అనంతరం వైఎస్ జగన్ సభ నుంచి బయటకు వెళ్లిపోయారు.



- రాష్ట్రంలో ఆమ్జెన్ రూ.1600 కోట్లు పెట్టుబడులు
- న్యూ టెక్నాలజీ, ఇన్నోవేషన్ సైట్ ప్రారంభం

## బయో ఫార్మా రంగంలో భారీగా పెట్టుబడులు

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి24: అమెరికాలోనే అతి పెద్ద బయో టెక్నాలజీ కంపెనీ ఆమ్జెన్ హైదరాబాద్ లో తమ న్యూ టెక్నాలజీ, ఇన్నోవేషన్ సైట్ ను సోమవారం ప్రారంభించింది. హైటెక్ సిటీ సమీపంలో ని అమ్జెన్ ఆఫీసు ప్రాంగణంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి శ్రీధర్ బాబు అమ్జెన్ ఇన్నోవేషన్ సైట్ ను ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో అమ్జెన్ చైర్మన్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాబర్ట్ ఎ. బ్రాడ్‌వే, అమెరికా కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సెన్, అమ్జెన్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ నవీన్ గుల్లపల్లి, అమ్జెన్ ఇండియా ప్రతినిధి సోమ్ చటోపాధ్యాయ, తదితరులు పాల్గొన్నారు.2025 నాటికి కంపెనీ విస్తరణలో భాగంగా %వి%200 మిలియన్లు (దాదాపు రూ.1600 కోట్లు) పెట్టుబడి పెట్టనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. భవిష్యత్తులో తెలంగాణలో ఆమ్జెన్ మరిన్ని పెట్టుబడులకు ప్లాన్ చేస్తోంది. అమెరికాలో అతిపెద్ద కంపెనీ అయిన ఆమ్జెన్ బయో ఫార్మా రంగంలో యువతకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి శ్రీకారం చుట్టింది. అమ్జెన్ తమ మెడిసిన్ శ్రేణిని మరింత అభివృద్ధి చేసేందుకు తెలంగాణలో తమ కార్యకలాపాలను విస్తరిస్తుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఏఐ, డేటా సైన్స్ తో డిజిటల్ సామర్థ్యాలను ఈ కొత్త సైట్ అందిస్తుందని పేర్కొన్నారు.

## మాజీ సీఎంపై మంత్రి కొండా సురేఖ సెటైర్



3వ పేజీలో...

## బీఆర్ఎస్ నేతలకు కనీస మానవత్వం లేదు



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి24 : ఎస్ఎల్‌బీసీ ప్రమాద స్థలి దోమలపెంటకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నేతలకు మానవత్వం లేదని.. ఎస్‌ఎల్‌బీసీ ప్రమాదాన్ని రాజకీయం చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు నిరంతరం అక్కడ సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. 2వ పేజీలో...

## కుంభమేళాపై వక్రబుద్ధి

### తప్పుడు కథనాల పై అధికారుల చర్యలు
### 140 సోషల్ మీడియా అకౌంట్స్ సీజ్



ప్రయాగ్‌రాజ్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి24: ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ లో జరుగుతున్న ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం మహాకుంభమేళా మరో రెండు రోజుల్లో ముగియనుంది. 45 రోజుల పాటూ సాగే ఈ కుంభమేళాలో ఇప్పటికే 60 కోట్ల మందికిపైగా భక్తులు త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారు. అయితే, మహాకుంభ్‌పై తప్పుదారి పట్టించే కంటెంట్ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. కొందరు దీనిపైనా దురుద్దేశ్య పూర్వక కథనాలు ప్రసారం చేపట్టారు. 2వ పేజీలో...

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి24: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. ఒకరు కేటీఆర్ అరెస్ట్‌ను అడ్డుకుంటుంటే, మరొకరు హైదరాబాద్ మెట్రో విస్తరణ, మూసీ సుందరీకరణ అడ్డుకుంటున్నారని ఆరోపించారు. నిజామబాద్‌లో శాసనమండలి ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న రేవంత్ రెడ్డి..

- మూసీ సుందరీకరణ అడ్డుకుంటున్న కిషన్ రెడ్డి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- నిజామబాద్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న సిఎం
- బిఆర్ఎస్, బీజేపీలపై తీవ్ర ఆగ్రహం



3వ పేజీలో...

# హైదరాబాద్ మెట్రో విస్తరణకు అడ్డుపుల్ల

అమరావతి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి24 : ఆరోగ్యం బాగాపోయినా గవర్నర్ సభకు వచ్చి ప్రసంగిస్తే వైసీపీ అడ్డుకోవాలనుకోవటం హేయమని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మండిపడ్డారు. ప్రతిపక్ష హోదా అడిగితే వచ్చేది కాదు ప్రజలు ఇస్తేనే వస్తుందన్నారు. ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తున్న సమయంలో వైసీపీ నేతలు నినాదాలు చేస్తూ.. కాసేపటికి సభ నుంచి వాకౌట్ చేశారు. దీనిపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందిస్తూ.. సభలో వైసీపీ వ్యవహారశైలిపై మండిపడ్డారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద పవన్ మాట్లాడుతూ.. శాసనసభలో గవర్నర్ ప్రసంగం సమయంలో ప్రతిపక్ష సభ్యులు వ్యవహరించిన తీరు సరైంది కాదన్నారు.



2వ పేజీలో...

## ప్రతిపక్ష హోదా అడుక్కోవద్దు..

### ప్రజలు ఇస్తేనే అది వస్తుంది
### జగన్ తీరుపై మండిపడ్డ పవన్ కళ్యాణ్

- తెలంగాణ విముక్తి తరహాలో కాంగ్రెస్ విముక్తి
- కెసిఆర్ ఎత్తిన పిడికిలితోనే సాధ్యం.. ఎమ్మెల్సీ కవిత

3వ పేజీలో...

## కెసిఆర్‌పై బురదజల్లడమే కాంగ్రెస్ పనా



నిజామాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి24 : తెలంగాణకు విముక్తి దక్కినట్లే కాంగ్రెస్ పాలన నుంచి ముక్తి కలగాల్సి ఉందని బిఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కవిత అభిప్రాయపడ్డారు.

## మహిళలకు ఆర్థికసాయంపై మాటతప్పిన బిజెపి



2వ పేజీలో...

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి24 : మహిళలకు ప్రతినెలా రూ.2,500 ఆర్థిక సాయంపై బీజేపీ ప్రభుత్వం మొదట్లోనే మాటతప్పిందంటూ ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, విపక్షనేత అతిషి ఆరోపించారు.

## ప్రైవేటు బస్సు దగ్ధం...

- భయాందోళనల్లో ప్రయాణికులు
- తప్పిన పెను ప్రమాదం

మహబూబ్‌నగర్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి24 : మిర్యాలగూడ ఘటన మరవకముందే సోమవారం మరో బస్సు ప్రమాదం సంభవించింది. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం మల్లెబోయిన్పల్లి సమీపంలో 44వ జాతీయ రహదారిపై ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దగ్ధమైంది. బెంగళూరు నుంచి హైదరాబాద్ వెళ్తుండగా వెనక టైరు పేలి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. 2వ పేజీలో...







అమరావతి, యదార్ధవాది ప్రతినిధి, ఫిబ్రవరి24: సంక్షేమం, అభివృద్ధి సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని ఎపి గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ ఉభయసభలను ఉద్దేశించి అన్నారు. 2047 నాటికి స్వర్ణాంధ్ర కల సాకారం దిశగా అడుగులు వేస్తున్నట్టు చెప్పారు. 'పెన్షన్లు రూ. 4 వేలకు పెంచాం. ఏడాదికి రూ. 3 సిలిండర్లు ఫ్రీగా ఇస్తున్నాం. పోలవరంను పట్టాలెక్కించాం. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగింది. ఐటీ నుంచి ఏఐ రివల్యూషన్ దిశగా అడుగులు వేస్తున్నాం. ప్రజలు కోరిక మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పాటైంది. గత ఐదేళ్లలో రాష్ట్రం అనేక ఇబ్బందులకు గురైంది. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం ఎంతో నష్టపోయింది. మా ప్రభుత్వం వచ్చాక తలసరి ఆదాయం పెరిగింది. రూ. 6.5 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం. సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు మేలు చేస్తున్నాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం' అని గవర్నర్ తెలిపారు. సోమవారం ఉదయం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఉభయ సభలనుఉద్దేశించి గవర్నర్ జస్టిస్ నజీర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..అన్న క్యాంటీన్లతో పేదల ఆకలి తీరిస్తున్నామని.. విద్య, వైద్య రంగాల్లో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించమని గవర్నర్ అన్నారు. 2029 నాటికి ప్రతి పేద కుటుంబానికి ఇల్లు సమకూరేలా చూస్తామన్నారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి ప్రోత్సాహిస్తున్నాం. పీఎం సూర్య ఘర్ యోజన కింద.. సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. మరోవైపు ఏపీ అసెంబ్లీ సమావేశాలు హాట్‌హాట్‌గానే ప్రారంభమయ్యాయి. గవర్నర్ ప్రసంగంపై నిరసనలకు దిగారు వైసీపీ సభ్యులు. తమకు అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటూ వైసీపీ డిమాండ్ చేసింది. వైసీపీ అధినేత జగన్ సహా అందరూ గవర్నర్ ప్రసంగానికి నిరసన తెలిపారు. కొద్దిసేపు నినాదాలు చేసిన అనంతరం సభ్యులంతా వాకౌట్ చేశారు. ఎన్నికల్లో ప్రజలు మా ప్రభుత్వానికి తిరుగులేని మెజారిటీ ఇచ్చారు. ప్రజల కోరిక మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పాటైంది. గత ఐదేళ్లలో రాష్ట్రం అనేక ఇబ్బందులకు గురైంది. గత ప్రభుత్వ పాలనతో రాష్ట్రం ఎంతో నష్టపోయింది. సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు మేలు చేస్తున్నాం. అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం. మెగా డీఎస్సీ దస్త్రంపై సంతకం చేశాం. అన్న క్యాంటీన్‌లు తెచ్చి పేదవాళ్ల ఆకలి తీరుస్తున్నాం.కూటమి వచ్చాక రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నాం. మా ప్రభుత్వం వచ్చాక తలసరి ఆదాయం పెరిగింది. అవకాశాలిస్తే ప్రతి ఒక్కరూ మెరుగైన సేవలు అందిస్తారని నమ్ముతున్నాం. ప్రతి నెలా ఒకటో తేదీనే ఇంటికి వెళ్లి పింఛన్లు అందిస్తున్నాం. పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తున్నాం. విద్య, వైద్యం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాం. 2047 నాటికి స్వర్ణాంధ్ర కలను సాకారం చేస్తాం. బీసీ వర్గాలు సమాజానికి వెన్నెముక. వారికోసం ప్రత్యేక కార్యక్రమాలు. స్థానిక సంస్థలు, నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు అనేక పథకాలు ప్రవేశపెట్టాం. అర్హులైన అందరికీ సొంతిల్లు ఉండాలనేదే మా ఆకాంక్ష అని తెలిపారు. గవర్నర్ ప్రసంగిస్తూ కందుకూరి వ్యాఖ్యలను ప్రస్తావించారు. ప్రతి వ్యక్తిలో ప్రతిభ ఉంటుంది. అవకాశమిస్తే బయటకు వస్తుంది. సమాజ అభివృద్ధికి సంక్షేమం, అభివృద్ధి కలిసి కట్టుగా వెళ్లాలి. మా ప్రభుత్వం గత ఎనిమిది నెలల్లోనే గణనీయమైన పురోగతి సాధించింది. 22 కొత్త విధానాల ద్వారా సుస్థిర వృద్ధికి బాటలు వేశాం. పోలవరం, అమరావతి మళ్లీ పట్టాలెక్కించాం. విశాఖ ఉక్కు పరిరక్షణ, రైల్వే జోన్ ఏర్పాటు హామీలు నెరవేర్చాం. గూగుల్, ఆర్సెలర్ మిట్టల్, టాటా పవర్, గ్రీన్ కో గ్రూప్, బీపీసీఎల్, టీసీఎస్ కంపెనీలకు ఆకర్షించాం. ఇన్వెస్టర్లు ఇప్పటి వరకు రూ. 6.5 లక్షల కోట్ల పెట్టబడులు పెట్టారు. ఆయా పెట్టుబడుల ద్వారా 4 లక్షల మందికి ఉపాధి అవకాశాలు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ రూ. 16 లక్షల కోట్లకు విస్తరించింది. తలసరి ఆదాయం కూడా రూ. 2.68 లక్షలకు పెరిగింది. రాష్ట్రంలో ఐటీ విప్లవానికి సీఎం శ్రీకారం చుట్టాం. అమెరికాలోని ప్రవాస తెలుగువాళ్ల తలసరి ఆదాయం ఎక్కువ. ప్రస్తుతం ఏపీ మరో విప్లవానికి నాయకత్వం వహిస్తోంది. పరిపాలన, పరిశ్రమలు, ఆర్థిక వృద్ధిలో ఏఐను వినియోగిస్తున్నాం. పీపుల్ ఫస్ట్ విధానంతో స్వర్ణాంధ్ర సాధనకు సమగ్ర రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేశాం. దేశంలోనే తొలిసారిగా మెగా పేరెంట్ - టీచర్ మీటింగ్ నిర్వహించాం. తల్లులకు చేయూత నిస్తూ 'తల్లికి వందనం' అమలు చేయబోతున్నామని గవర్నర్ వెల్లడించారు. సమావేశాలు ప్రారంభమైన 11 నిమిషాలకే ఇక చాల్లే పోదం పదండి అన్నట్లు వైకాపా సభ్యులతో కలిసి జగన్ బయటకు వచ్చేశారు. గవర్నర్ ప్రసంగం సాగుతుండగా సభలో గందరగోళం సృష్టించేందుకు వైసీపీ సభ్యులు యత్నించారు. ప్రతిపక్షంగా గుర్తించాలని ఆ పార్టీ సభ్యులు నినాదాలు చేశారు.

ప్రాంతంలో ఎక్కడా ట్రాఫిక్ జామ్ లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఎంత మంది యాత్రికులు వచ్చినా పోలీసు యంత్రాంగం పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. కాగా, పౌష్ పూర్ణిమ సందర్భంగా జనవరి 13న ఈ మహాకుంభమేళా ప్రారంభమైన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 26 శివరాత్రితో ముగియనుంది. దాదాపు 45 రోజుల పాటు సాగే ఈ కుంభమేళాకు ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు కోట్లాదిగా తరలివస్తున్నారు. అక్కడ గంగ, యమున, సరస్వతి నదులు కలిసే పవిత్ర త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. మరో రెండు రోజుల్లో ఈ కుంభమేళా ముగియనుంది.

## ప్రారంభమైన ఎపి అసెంబ్లీ సమావేశాలు

మొదటిపేజీ తరువాయి...

ఆయన వెంట వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వెళ్లిపోయారు. గవర్నర్ ప్రసంగం కొనసాగుతుండగానే వారు నిష్క్రమించారు. గవర్నర్ ప్రసంగానికి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు అడ్డుతగులుతూ.. నినాదాలు చేశారు. 'ప్రజాస్వామ్యాన్ని కాపాడండి.. ప్రతిపక్షాన్ని గుర్తించండి' అంటూ నినాదాలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలపై గవర్నర్ మాట్లాడారు. ప్రజల గొంతు వినాలంటే ప్రతిపక్షం హోదా ఇవాలంటూ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు నినాదాలు చేశారు. వైఎస్సార్‌సీపీ సభ్యుల నినాదాల మధ్య గవర్నర్ ప్రసంగం కొనసాగించారు. స్పీకర్ పోడియం వద్దకు వచ్చి నినాదాలు చేశారు. జగన్ తన సీట్‌లోనే కూర్చొని చూస్తున్నారు. సేవ్ డెమోక్రసీ అంటూ నినాదాలు చేసారు. మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ, జగన్ పక్క పక్కనే కూర్చొని చూస్తున్నారు. కొద్దిసేపు నినాదాలు చేసి సభ నుంచి వైఎస్సార్‌సీపీ ఎంఎల్‌ఏలు వెళ్లిపోయారు. అసెంబ్లీ బయట వైఎస్సార్‌సీపీ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యం అంటే ప్రభుత్వానికి చిన్న చూపని, ప్రతిపక్ష హోదా కల్పించాలని మొదటి నుంచి కోరుతున్నామని అన్నారు. ప్రతిపక్షం అంటే ప్రజా పక్షం అని గుర్తుంచుకోవాలన్నారు. రైతుల సమస్యలపై గొంతూ విప్పాలంటే మాకు అసెంబ్లీలో మాట్లాడే అవకాశం ఉంటుందన్నారు. రైతు సమస్యలపై పోరాడుతుంటే కేసులు పెడుతున్నారని బొత్స సత్యనారాయణ అన్నారు. రాష్ట్రంలో ఉన్నవి రెండే పక్షాలు ఉన్నపుడు.. వైసీపీని ప్రతిపక్షంగా గుర్తించాలని బొత్స సత్యనారనాయణ అన్నారు. ప్రజల సమస్యలపై గొంతెత్తాలంటే ప్రతిపక్ష హోదా ఉండాలన్నారు. గవర్నర్ ప్రభుత్వానికే కాదు.. ప్రతిపక్షానికి కూడా అండగా నిలబడాలని వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. అధికార పక్షానికి 11మందిని ఎదుర్కొనే సత్తా లేదా అని ప్రశ్నించారు.

# పతిపక్ష హోదా అడుక్కోవద్దు..

మొదటిపేజీ తరువాయి...

గవర్నర్‌కు ఆరోగ్యం సరిగా లేకపోయినా ప్రభుత్వ సంక్షేమ పథకాలు కార్యక్రమాల గురించి చెప్పారని తెలిపారు. ఇప్పుడు అసెంబ్లీలో రెండో అతిపెద్ద పార్టీ జనసేన అని చెప్పుకొచ్చారు. జనసేన కంటే ఒక్క సీటు ఎక్కువ వచ్చినా ప్రతిపక్ష హోదా వైసీపీకి వచ్చేదన్నారు. సభలో రెండో అతిపెద్ద పార్టీ జనసేన అని వైసీపీ గుర్తించాలన్నారు. 11 సీట్లు మాత్రమే ఉన్న వైసీపీకి ప్రతిపక్ష హోదా వస్తుందని ఎలా ఊహిస్తున్నారని ప్రశ్నించారు. ఈ ఐదేళ్లలో వైసీపీకి ప్రతిపక్ష హోదా రాదు అని.. అది నిశ్చయం అయిపోయిందని స్పష్టం చేశారు. ఈ 5ఏళ్ళు ప్రతిపక్ష హోదా తమకు రాదని వైసీపీ మానసికంగా ఫిక్స్ అయితే మంచిదని హితవుపలికారు. హోదా అనేది సీఎం , స్పీకర్ ఇచ్చేది కాదన్నారు. వైసీపీ హుందాగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సూచించారు. వైసీపీ నేతలు సభకు వస్తే, ఆ పార్టీకి ఉన్న బలం బట్టి ఎంత సమయం కేటాయించాలో కేటాయిస్తారని తెలిపారు. డిప్యూటీ సీఎంగా నేనేమీ బ్రేక్ చేయడం లేదు. ఉదయం గవర్నర్‌ను ఆహ్వానించే సమయంలో నన్ను పిలిచినా ప్రోటోకాల్ కాదని నేను సున్నితంగా తిరస్కరించా. ఓట్లు శాతం గురించి మాట్లాడే వైసీపీ నాయకులు జర్మనీకి వెళ్లిపోవచ్చు. మన దేశ నిబంధనల మేరకు వారికి ప్రతిపక్ష హోదా సాధ్యం కాదని స్పష్టం చేశారు. సనాతన



ధర్మం కోసం తమిళనాడు ప్రభుత్వం కూడా పోరాడుతోందన్నారు. వక్ఫ్ బోర్డు ఉన్నప్పుడు సనాతన ధర్మం బోర్డు ఉంటే తప్పా అని ప్రశ్నించారు. సనాతన ధర్మంపై మార్చి 14 న మాట్లాడతానని తెలిపారు. రాష్ట్రంలో మిర్చి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై సీఎంతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. తన యూపీ పర్యటనపై వస్తున్న ఆరోపణలపై అంతగా స్పందించాల్సిన అవసరం లేదన్నారు. 'వెనక ఉండి మాట్లాడటం కాదు నేరుగా ముందుకు వచ్చి మాట్లాడాలి. నేనేంటో చూపిస్తా . రాజకీయాల్లోకి వచ్చినప్పుడే అన్నిటికీ సిద్ధపడి రావాలని పవన్ పేర్కొన్నారు.

# సిఎం బాబుకు సిపిఆర్వోగా సీనియర్ జర్నలిస్ట్ ఆలూరి



అమరావతి, యదార్ధవాది ప్రతినిధి, ఫిబ్రవరి 24: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు సిపిఆర్వోగా సీనియర్ జర్నలిస్ట్ ఆలూరి రమేష్ ను జిఏడి పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. ఈ నియామకం గత సంవత్సరం జూన్ 13, 2024 నుండి అమలులో ఉన్నట్టు భావించాలని, ఈయన పదవీకాలం సంభందించిన వివరాలను తెలియసే మరో ఉత్తర్వు ఇవ్వనున్నట్టు ఆయన ఈమేకు జీవో ఆర్టీ నెంబర్ 393ను జరీ చేసిన జిఏడి పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా తెలిపారు.

# ప్రైవేటు బస్సు దగ్ధం..

మొదటిపేజీ తరువాయి...

దీంతో బస్సులో ఉన్నవారంతా ఒక్కసారిగా తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బయటకు పరుగులు పెట్టారు. ప్రమాద సమయంలో మ్మొత్తం 40మంది ప్రయాణికులు ఉండగా.. ఎవ్వరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలు ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం శాంతినగర్‌లో బొలెరో, ద్విచక్రవాహనం ఢీకొని ఓ విద్యార్థి మృతిచెందగా.. ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి. బుడమోర్సు గ్రామానికి చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థి మురళి పని నిమిత్తం వెళ్తుండగా వేగంగా వచ్చిన బొలెరో అతన్ని ఢీకొట్టింది. దీంతో విద్యార్థి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.

# భారత్ మాటలే కాదు..చేతల్లో చూపిస్తున్నాం

మొదటిపేజీ తరువాయి...



మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో జరుగుతోన్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో సోమవారం మాట్లాడిన ఆయన.. సదస్సులో పాల్గొన్న వారికి క్షమాపణలు తెలియజేశారు. తాను ఆలస్యంగా రావడానికి గల కారణాన్ని చెప్పారు. 10,12 తరగతి విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నాయి. ఈ పరీక్ష ప్రారంభమయ్యే సమయం.. నేను రాజ్‌భవన్ నుంచి బయల్దేరే సమయం ఒకటే. అప్పుడు నేను వస్తే భద్రతా కారణాల దృష్ట్యా ట్రాఫిక్ జామ్ కావొచ్చు. దాంతో విద్యార్థులు ఇబ్బందిపడే అవకాశం ఉంది. అందుకే వారంతా పరీక్షా కేంద్రాలకు వెళ్లిన తర్వాత రాజ్‌భవన్ నుంచి బయల్దేరాలనుకున్నాను. దాంతో 15-20 నిమిషాలు ఆలస్యమైంది. ఇక్కడ మీకు అసౌకర్యం కలిగించినందుకు క్షమాపణలు కోరుతున్నానని మోదీ మాట్లాడారు. భారత ఆర్థిక వ్యవస్థపై ప్రపంచం ఆశాభావంతో ఉందని మోదీ అన్నారు. జనాభాపరంగా మధ్యప్రదేశ్ ఐదో అతిపెద్ద రాష్ట్రం. వ్యవసాయం, ఖనిజాల పరంగా ముందువరుసలో ఉంది. రెండు దశాబ్దాలుగా ఈ రాష్ట్రంలో ఎన్నో మార్పులు సంభవించాయి. ఇక్కడ భాజపా నేతృత్వంలోని ప్రభుత్వం సుపరిపాలనపై దృష్టిసారించింది. 20 సంవత్సరాలకు ముందు ఇక్కడికి రావాలంటే పెట్టుబడిదారులు ఆలోచించేవారు. కానీ ఇప్పుడు పెట్టుబడుల పరంగా ముందువరుసలో ఉంది. అలాగే సౌరశక్తిలో భారత్ సూపర్ పవర్‌గా మారిందని ఐక్యరాజ్యసమితికి చెందిన ఓ విభాగం కీర్తించింది. ఇతర దేశాలు మాటలతో ఆగిపోతుంటే.. భారత్ చెప్పింది చేసి చూపించిందని ఆ సంస్థ పేర్కొంది. ఈ వ్యాఖ్యలు పెట్టుబడిదారుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు. మంగళవారం కూడా ఈ సమ్మిట్ జరగనుంది. దీనికి 60 దేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, ఆయా దేశాల దౌత్యవేత్తలు పాల్గొన్నారు. భారత వ్యాపారరంగ ప్రముఖులు కుమార్ మంగళంబిర్లా, గౌతమ్ అదానీ, నాదిర్ గోద్రెజ్ తదితరులు హాజరయ్యారు.

# బీహార్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

పాట్నా, ఫిబ్రవరి24: బీహార్‌లో ఆదివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పాట్నాలోని మసౌర్హిలోని నూరా వంతెనపై ట్రక్కు, టెంపో వాహనాలు రెండు ఢకొన్నాయి. ఈ ప్రమాదంలో ఏడుగురు మృతి చెందారు. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనపై మసౌర్హి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ (ఎస్‌డిపిఓ) సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. 'ఆదివారం రాత్రి నూరా బ్రిడ్జిపై జరిగిన ఈ ప్రమాదంలో ఏడుగురు మృతి చెందారు. పలువురికి గాయాలయ్యాయి. గాయపడిన వారిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించాము. ప్రస్తుతం వారి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ప్రమాదంలో టెంపో, ట్రక్కు రెండు వాహనాలు వంతెనపై నుండి పడిపోయాయి. వెంటనే స్థానికులు ఘటనా స్థలానికి చేరుకుని పోలీసులకు సమాచార మిచ్చారు. దీంతో హుటాహుటిన ఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు' అని ఆయన అన్నారు.

# మాటతప్పిన బిజెపి

మొదటిపేజీ తరువాయి...

ఆప్ ఎమ్మెల్యేలతో కలిసి ముఖ్యమంత్రి రేఖాగుప్తా కార్యాలయం ఎదుట సోమవారం నిరసనకు దిగారు. రెండ్రోజులుగా సమయం ఇవ్వాలని సీఎంని అడిగాం. ఇవ్వలేదు. ఈరోజు అసెంబ్లీ సమావేశాల సమయంలో సీఎంను కలుస్తాం. మోదీ ఇచ్చిన హామీని క్యాబినెట్ తొలిసమావేశాల్లోనే అమలు చేయాలని సీఎంను కోరాం. వాళ్లు వాగ్దాన భంగం చేశారు. మార్చి 8వ తేదీ నుంచి మహిళా సమ్మాన్ యోజన కింద రూ. 2,500 తప్పనిసరిగా ఢిల్లీ మహిళలకు చేరాలని ఆశిస్తున్నాం అని అతిషి చెప్పారు. ఖాళీ ఖజానాను తమకు అప్పగించారంటూ సీఎం రేఖా గుప్తా చెప్పడంపై అతిషి మాట్లాడుతూ, పదేళ్ల తర్వాత ఆర్థికంగా బలంగా ఉన్న ప్రభుత్వాన్ని బీజేపీకి తాము అప్పగించామన్నారు. సాకుల కోసం వెతుక్కోకుండా ఇచ్చిన వాగ్దానాలను బీజేపీ నిలబెట్టుకోవాలని సూచించారు. 2015లో ఆప్ ప్రభుత్వం ఏర్పడినప్పుడు ఢిల్లీ మొత్తం బడ్జెట్ రూ. 30,000 కోట్లు మాత్రమేనని, గత పదేళ్లలో బ్జడెట్ రూ. 70,000 కోట్లకు పెరిగిందని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలు, హామీలను ఏదోసాకుతో ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తారని బీజేపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి తాను అనుకుంటూనే ఉన్నానని అన్నారు. కాగా, దీనికి ముందు రేఖాగుప్తా మీడియాతో మాట్లాడుతూ, ఆప్ ప్రభుత్వం వెళ్తూ వెళ్తూ ఖజానాను ఖాళీ చేసి వెళ్లిందని, దీనిపై అధికారులతో సమీక్ష జరిపామని చెప్పారు. సమగ్రమైన ప్రణాళికలతో మహిళా సమృద్ధి యోజన పథకాన్ని అమలు చేస్తామని స్పష్టం చేశారు.

# బీఆర్‌ఎస్ నేతలకు కనీస మానవత్వం లేదు

మొదటిపేజీ తరువాయి...

తూప్రాన్ రైలు ప్రమాదంలో స్కూల్ విద్యార్థులు చనిపోతే కేసీఆర్ కనీసం వెళ్లి పరమర్శించలేదని విమర్శించారు. మీరు చేయని పనులు మేము చేస్తున్నామని.. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు అందరం కలిసికట్టుగా ఉండాలన్నారు. ఆపదలో ఉన్నవారికి మనోధైర్యం ఇవ్వాలని, సురక్షితంగా తీసుకురావడానికి సలహాలు ఇవ్వాలన్నారు. ఇది రాజకీయాలు మాట్లాడే సమయం కాదని.. అందరినీ బయటకు తెచ్చిన తర్వాత మళ్లీ పనులు మొదలు పెడతామని.. ఆ తర్వాత బీఆర్‌ఎస్ వాళ్ల సంగతి చెబుతామన్నారు. గత ప్రభుత్వం (బీఆర్‌ఎస్) ఎస్‌ఎల్‌బీసీని నిర్లక్ష్యం చేసిందని, మేము దాన్ని పూర్తి చేయాలని భావిస్తే ఇలాంటి ప్రమాదం జరగడం బాధాకరమని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. అందులో చిక్కుకున్న 8 మంది క్షేమంగా బయటకు రావాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని అన్నారు. సొరంగం గురించి, ప్రాజెక్టుల గురించి మాట్లాడే అర్హత బీఆర్‌ఎస్‌కు లేదన్నారు. పదేళ్లు సొరంగాన్ని ఎందుకు పట్టించుకోలేదో చెప్పాలని.. కాళేశ్వరంలో చిన్న చిన్న సొరంగం పనులకు ఎంతో మంది చనిపోయారని, కాళేశ్వరంలో చనిపోతే బీఆర్‌ఎస్ నేతలు ఏమైనా రెస్క్యూలు చేశారా అని కోమటిరెడ్డి ప్రశ్నించారు.

ప్రపంచంలో రాజ్యాధినేతల కారణంగా చిన్నచిన్న దేశాలు చిగురుటాకులా వణుకుతున్నాయి. ఒక్క ఉక్రెయిన్ యుద్ధం కారణంగానే ప్రపంచం ఎంతగా నష్ట పోయిందీ అందరికీ తెలుసు. ప్రధానంగా ధరలపై విపరీత ప్రభావం చూపింది. ఆర్థిక వ్యవస్థలు చిన్నాభిన్నం అయ్యాయి. ఈ సమయంలో అన్ని దేశాలు ఉమ్మడి నిర్ణయం తీసుకుని భవిష్యత్ యుద్ధాల నివారణకు పూనుకోవాలి. మధ్యయుగాల్లో దాడులతో ఆయా దేశాలను కబళించిన రాజ్యకాంక్ష ఉన్న నేతల తరహాలోనే నేటి అగ్రరాజ్యాలు వ్యవహరిస్తున్నాయనడానికి ఎలాంటి సంకోచం అవసరం లేదు. ఇలా సైనిక పాటవం ఉన్న దేశాలు ఇదిగో యుద్ధం అదిగో యుద్ధం అంటూ పరిస్థితులను వేడెక్కించడం కారణంగా ప్రజల బతుకులు ఛిద్రం అవుతున్నాయి. ఇలాంటి పరిస్థితి కొనసాగితే ఇప్పుడు ప్రతి దేశం సైనికంగా బలపడాలి. అలాగే చుట్టుపక్కల ఉన్న దేశాలు సైనిక కూటమిగా ఏర్పడాలి. ఇతరదేశాల దాడులను తట్టుకునేందుకు సైనికంగా బలమైన వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరాన్ని ఉక్రెయిన్ యుద్ధం పాఠాలు నేర్పు తోంది. లేకుంటే ఉక్రెయిన్‌లా లొంగిపోక తప్పదు. ఇటీవలే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఉక్రెయిన్ అధినేత జెలెన్÷-స్కీనే తప్పుపట్టారు. ఆయన టర్మ్ అయిపోయిన నేతగా ప్రకటించారు. అలాగే గాజాను ఆక్రమించు కుంటామని అన్నారు. ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ఆపడానికి రష్యాను కట్టడి చేయడానికి ప్రపంచదేశాల్లో ఏ ఒక్కటీ ప్రయత్నించలేదు. అగ్రరాజ్యాలు తలచుకుంటే ఏ దేశం మీదయినా దాడులు చేయవచ్చని తాజాగా ఉక్రెయిన్ యుద్ధంతో మరోమారు తేలిపోయింది. సైనికపరంగా..ఆర్థికంగా బలంగా ఉంటే చాలని రష్యా, అమెరికాలు తేల్చేశాయి. ఇక అణు సామర్థ్యం ఉంటే అంతే సంగతులు. రేపు చైనా కూడా ఇదే నీతిని అవలంబిస్తుందని వేరుగా చెప్పనక్కర లేదు. పక్కనే ఉన్న తైవాన్ తమ భూభాగమే అని వాదిస్తోంది. అనేకమార్లు దాన్ని ఆక్రమించుకునేందుకు ప్రయత్నాలు చేసింది. భారత్‌తో గిల్లి కజ్జాలు పెంచు కుంటోంది. భారత్‌లో ఉన్న అరుణాచల్ తమదే అంటోంది. టిబెట్‌ను అప్పనంగా ఆక్రమించుకుంది చాలక, పాక్‌ను ఎగదోస్తోంది. రెండో ప్రపంచ యుద్ధం తరువాత ప్రపంచం అత్యంత ప్రమాదకరపరిస్థితిలో ఉందని తాజా ఘటనలు రుజువు చేశాయి. గత ప్రపంచ చరిత్రను పరిశీలిస్తే అగ్రరాజ్యాలుగా ఎదిగిన అమెరికా, రష్యాలు దాడులకు తెగబడుతూనే వచ్చాయి. అమెరికన్లు 1975లో వియత్నాం నుంచి నిష్క్రమించారు. 28 సంవత్సరాల అనంతరం 2003లో ఇరాక్‌ను ఆక్రమించారు. సోవియట్ యూనియన్ సైన్యం 1989లో అఫ్ఘానిస్తాన్ నుంచి వెనక్కి వెళ్లిపోయింది. తరవాత తాలిబన్లను అణచివేసే క్రమంలో అమెరికా అఫ్గాన్‌లో పాగా వేసి చేయి కాల్చు కుంది. 33సంవత్సరాల అనంతరం రష్యా సైన్యం ఉక్రెయిన్‌ను దురాక్రమించింది. అమెరికా రష్యాల అగ్రరాజ్య అభిజాత్యాలకు సమస్త ప్రపంచమూ, ముఖ్యంగా వియత్నాం, అఫ్ఘానిస్తాన్, ఇరాక్, ఉక్రెయిన్‌లు భయానక మూల్యాన్ని చెల్లించుకుంటూనే ఉన్నాయి. ఏ చిన్న కారణం దొరికినా అగ్రరాజ్యాలు తమ ప్రతాపం చూపిస్తున్నాయి. రష్యా, అమెరికాల సరసన ఇప్పుడు చైనా కూడా చేరబో తున్నది. తన ప్రతాపం చూపేందుకు అది అడపాదడపా యత్నిస్తూనే ఉంది. భారత్ వంటి పెద్ద దేశాన్ని కూడా అది భయపెడుతూనే ఉంది. ఇలా పొరుగు దేశం ఉక్రెయిన్‌ను రష్యా దురాక్రమించడమే ఇందుకు తాజా ఉదాహరణగా చెప్పుకోవాలి. అగ్రరాజ్యాలు గతంలో పాల్పడిన సైనిక దుస్సాహసాల గురించి ప్రపంచం ఇప్పుడు ఆలోచించాలి. వియత్నాం, ఇరాక్‌లో అమెరికా, అఫ్ఘానిస్తాన్‌లో సోవియట్ యూనియన్ ఇటువంటి దుస్సాహసాలకే పాల్పడ్డాయి. ఆ మూడు సైనిక జోక్యాలు అంతిమంగా విఫలమయ్యాయి. దురాక్రమించుకున్న దేశంలో ప్రజల జీవితాలను ఛిద్రం చేశాయి. ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర ప్రతికూల పర్యవసానాలకు ఈ దురాక్రమణలు దారితీశాయి. 1965లో అధ్యక్షుడు లిండన్ జాన్సన్ వియత్నాంలో అమెరికా జోక్యంతో మొదల య్యింది. అయితే వియత్నాం అమెరికాను నిలువరించడంలో గట్టిగానే పోరాడింది. క్యూబా విషయంలోనూ అమెరికాకు గట్టి ఎదురుదెబ్బే తగిలింది.1979 డిసెంబర్‌లో అఫ్ఘాని స్తాన్‌ను ఆనాటి సోవియట్ యూనియన్ ఆక్రమించుకుంది. అఫ్ఘాన్‌లో సోవియట్ యూనియన్ ఒక దశాబ్దం పాటు తిష్ఠవేసింది. అయితే రష్యాను వ్యతిరేకించే క్రమంలో అమెరికా తాలిబన్లను సృష్టించింది. విషాద మేమిటంటే సోవియట్ వ్యతిరేక పోరు మత ఛాందసవాదతత్వాన్ని సంతరించుకుంది. అంతర్యుద్ధం కారణంగా అఫ్ఘాన్ శిథిలం అయ్యింది. వియత్నాం నుంచి అమెరికా నిష్క్రమించినట్టుగానే సోవియట్ అఫ్ఘాన్ నుంచి నిష్క్రమించక తప్పలేదు. అఫ్ఘాన్ అనంతరం ఇరాక్‌ను దురాక్రమించేందుకు అమెరికా దాడులు చేసింది. ఇరాక్ వద్ద అణ్వాయుధాలు ఉన్నాయనే కట్టుకథను అమెరికన్ పాలకులు ప్రచారం చేశారు. నిజానికి ఇరాక్‌ను దురాక్రమించుకోవడం అగ్రరాజ్య దురహంకార చర్య తప్ప మరోటి కాదు. అలా అక్కడి సద్దాం ప్రభుత్వాన్ని కూలదోయడమే గాకుండా అతడిని ఉరితీసే వరకు నాటి అధ్యక్షుడు బుష్ నిద్రపోలేదు. ఇలా జరిగిన ఘటనలన్నీ ఇప్పటికీ ప్రపంచాన్ని కలవరపెడుతూనే ఉన్నాయి. వియత్నాం, ఇరాక్‌లు అమెరికాకు భౌగోళికంగా వేల కిలోమీటరల్ దూరంలో ఉన్నాయి. అఫ్ఘానిస్తాన్ సోవియట్ యూనియన్ సరిహద్దులకు సమీపంలో ఉన్న దేశం. ఉక్రెయిన్, రష్యన్ ఫెడరేషన్‌కు పొరుగు దేశం. తాను ప్రపంచ ఏకైక అగ్ర రాజ్యాన్ని కనుక ఎక్కడైనా సరే ఎవరూ తన మాటను జవ దాటకూడదనే అహంకారమే ఇరాక్ ఆక్రమణకు అమెరికాను పురిగొల్పింది. వియత్నాం, అఫ్ఘాన్, ఇరాక్, ఉక్రెయిన్లలో అగ్రరాజ్యాల దాడులు అన్నీ అహంకారపూరితంగా సాగినవే అని చెప్పాలి. అలాగే 1979లో అఫ్ఘాన్‌ను సోవియట్ యూనియన్, ఇప్పుడు ఉక్రెయిన్‌ను రష్యా దురాక్రమించడం పూర్తిగా న్యాయవిరుద్ధం. అధికారంలో ఉన్న అమెరికా, రష్యా నేతల అహంకారమే అందుకు పురిగొల్పాయని భావించాలి. తమకంటే చిన్న వైన, సైనికం గా అంతగా శక్తిమంతం కాని దేశాలను ఆక్రమించుకోవడం తమ హక్కుగా అగ్రరాజ్యాలు భావించడం వల్లనే ఇలాంటి విపత్కర పరిస్థితులను ఇప్పుడు ప్రపంచ దేశాలు చూడాల్సి వస్తోంది. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో ప్రపంచ దేశాలు భవిష్యత్ గురించి ఆలోచించాలి. ఐక్యరాజ్య సమితి ఉత్సవ విగ్రహంలా కాకుండా నిర్ణయాత్మక పాత్ర పోషించాలి. ఐక్యరాజ్యసమితిని బలోపేతం చేయడంతో పాటు, అన్ని దేశాలకు సమాన ప్రాతినిధ్యం దక్కేలా చేయాలి.



మొదటిపేజీ తరువాయి...

నిజామబాద్‌లో శాసనమండలి ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న రేవంత్ రెడ్డి మాట్లడుతూ బిఆర్ఎస్, బీజేపీపై విరుచుకుపడ్డారు. ముఖ్యంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. హైదరాబాద్ మెట్రో విస్తరణ విషయంలో కేంద్రం సహకరించకుండా తెలంగాణకు చెందిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు రేవంత్. మెట్రో విస్తరణకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వేగంగా కార్యచరణ మొదలుపెట్టింది. నిధులు కొరత ఉన్నప్పటికీ సొంత నిధులతోనైనా ముందుకు సాగేందుకు విశ్వప్రయత్నాలు చేసింది. అయితే భూసేకరణతోపాటు మెట్రో విస్తరణకు అవసరమైన వేలకోట్ల రూపాయలు నిధులు రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా మారాయి. అందులోనూ ఉచిత బస్సు, రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ మెట్రోను విస్తరించడం భారంగా మారింది. ఈ నేపథ్యంలో



కేంద్రంపై ఆధారపడక తప్పలేదు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి . కిషన్ రెడ్డిపై చేసినవి ఆరోపణలు కాదని, తనకు బీజేపీ మంత్రులతో పరిచాయాలున్నాయని, వాళ్లే చెప్పారని రేవంత్ అనడం మాట్లడటం రాజకీయ దుమారం రేపుతోంది.నిధులు విడుదల చేసి, మెట్రో విస్తరణకు సహకరిస్తే, రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పేరు వస్తుందే కానీ, బీజేపీకి రాదు అని కిషన్ రెడ్డి చెప్పారని రేవంత్ రెడ్డి అన్నారు. మెట్రో ముందుకు వెళ్లకుండా ఆపుతున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ అభివృద్ధి చెందడం కిషన్ రెడ్డికి ఇష్టం లేదంటూనే తీవ్ర స్థాయిలో విమర్శించారు. మూసీ ప్రక్షాళన, సుందరీకరణ ప్రాజెక్టు విషయంలో కేంద్రం నుంచి ఏమాత్రం సహకారం రాకపోవడానికి ప్రధాన కారణం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డేనని ఆరోపించారు రేవంత్. యూపిలో గంగా, గుజరజాత్‌లో సబర్మతి, ఢిల్లో యమున ఇలా అనేక నదులు ప్రక్షాళన చేసిన కేంద్రానికి అదే హైదరాబాద్‌లో మూసి ప్రక్షాళన ఎందుకు కనిపించడలేదన్నారు. మూసీ సుందరీకరణకు కేంద్రం నుంచి నిధులు రాకుండా, పర్యావరణ అనుమతులు ఇవ్వకుండా కావాలనే అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. పాలమూరు ఎత్తిపోతల పథకంతోపాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు కేంద్రం సహకారం లేకుండా నిలిచిపోతున్నాయంటే దానికి ప్రధాన కారణం కిషన్ రెడ్డి మాత్రమేనని రేవంత్ ఆరోపించారు. సిఎం హొదాలో ఉండి ఓ కేంద్రమంత్రిపై అందులోనూ ఇదే రాష్ట్రానికి చెందిన సినీయర్ బిజెపి నేతపై చేసిన వ్యాఖ్యలు పెను దుమారం రేపుతున్నాయి. హైదరాబాద్‌లో మూసీ పరివాహక ప్రాంత ఓటర్ల ఓట్లతో గెలిచిన కిషన్ రెడ్డి అదే మూసీ అభివృద్ధిని ఎందుకు ఓర్వలేకపోతున్నారని నిప్పులు చెరిగారు రేవంత్. కేవలం ఆరోపణలు చేయడమే కాదు, అదే పార్టీకి చెందిన మంత్రులు చెప్పారని అనడం మరింత అగ్గి రాజేసింది.

# మాజీ సీఎంపై

## మంత్రి కొండా సురేఖ సెటైర్

మొదటిపేజీ తరువాయి...

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి24: కేసీఆర్ తెలంగాణ అసెంబ్లీకి రాకపోవడంపై మంత్రి కొండా సురేఖ తనదైన శైలిలో సెటైర్ వేశారు. నిన్న జరిగిన భారత్-పాక్ క్రికెట్ మ్యాచ్‌లో కోహ్లీ బద్దలు కొట్టిన రికార్డును ప్రస్తావిస్తూ మాజీ సీఎంపై మంత్రి కొండా సురేఖ పలు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ప్రజలకు అందుబాటులో లేకపోవడం పెద్ద రికార్డే కదా అంటూ సెటైర్ వేశారు. దుబాయ్ వేదికగా పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో టీం ఇండియా ఘన విజయం సాధించడం హర్షణీయమన్నారు. 6 వికెట్ల తేడాతో భారత్ బంపర్ విక్టరీ కొట్టిన విషయం అందరం టీవీలో చూసి సంబురపడ్డామన్నారు. 14 వేల రన్నులు కొట్టి విరాట్ కోహ్లీ రికార్డు బద్దలు కొట్టగా... మన రాష్ట్ర ప్రతిపక్ష నేత కేసీఆర్ కూడా దాదాపు ఈ 14 నెలల కాలంలో 14 రోజులు కూడా అసెంబ్లీకి రాలేదన్నారు. ప్రజా సమస్యలపై ప్రజలకి అందుబాటులో ఉండకపోవడం దేశ రాజకీయ చరిత్రలో పెద్ద రికార్డే కదా అంటూ ఎద్దేవా చేశారు. 14 వేల రన్నులు చేసిన విరాట్ కోహ్లీ ఒకవైపు వార్తల్లో పతాక శీర్షికలలో నిలిస్తే... 14 నెలలుగా ఇంకా విరాట పర్వం వీడని ప్రతిపక్ష నేత కేసీఆర్ కూడా వార్తల్లోకి ఎక్కడం ఆలోచించాల్సిన విషయం కాదా? అంటూ మంత్రి సురేఖ ట్వీట్ చేశారు.

# డ్రైవింగ్ లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపే వారిపై స్పెషల్ డ్రైవ్




భద్రాద్రి కొత్తగూడెం, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 24: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు డిఎస్పీ రెహమాన్ సూచనలతో సోమవారం నుండి కొత్తగూడెం పట్టణంలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపే వారిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో భాగంగానే ఈ సోమవారం లైసెన్సులు లేకుండా ఆటోలను నడుపుతున్న రామవరం, సూపర్ బజార్,లక్ష్మీదేవిపల్లి,సుజాతనగర్ అడ్డా లకు చెందిన 05గురు డ్రైవర్లకు జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ ఆధ్వర్యంలో లెర్నింగ్ లైసెన్స్ లను ఇప్పించినట్లు ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ తెలియజేశారు.డ్రైవింగ్ లైసెన్సులు పొందడానికి అర్హతలు కలిగి ఉండి లైసెన్సులు తీసుకోకుండా వాహనాలు నడిపే వారిపై ఎస్పీ ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు.

# కెసిఆర్‌పై బురదజల్లడమే కాంగ్రెస్ పనా

మొదటిపేజీ తరువాయి...



కేవలం ఏడాది కాలంలోనే తెలంగాణ ఆగమయ్యిందని అన్నారు. అభివృద్ధి వెనక్కి పోయిందన్నారు. ఆరు గ్యారెంటీలతో మభ్య పెట్టిన నేతలకు ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. మళ్లీ తెలంగాణను గాడిలో పెట్టడం కెసిఆర్‌తో మాత్రమే సాధ్యమని అన్నారు. ఇప్పుడు కెసిఆర్ యుద్ధం మొదలు పెట్టారని, ఆయన ఏ పని మొదుల పెట్టినా విజయం సాధించే వరకు వదలరని ఆమె ఆర్ఎన్ఎతో మాట్లాడుతూ అన్నారు. తెలంగాణ పురోగించినట్లే దేశం కూడా ముందుకు సాగాల్సి ఉందన్నారు. మోడీ పదేళ్ల పాలనలో దేశానికి ఒరిగిందేమీ లేదని ఆమె అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేసి గుర్తింపు తీసుకుని వచ్చారని అన్నారు. తెలంగాణ బ్రాండ్ క్రియేట్ చేశారని అన్నారు. కానీ నేటి రేవంత ప్రభుత్వం కేసీఆర్‌పైనా బురదజల్లే కార్యక్రమం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతల విమర్శలను రానున్న రోజుల్లో పార్టీ కార్యకర్తలే తిప్పికొట్టాలని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ సింహం లాంటిదని ప్రజల గుండెల్లో ఎప్పుడు రారాజుగా నిలుస్తుందన్నారు. ఆనాటి అభివృద్ధి సంక్షేమ పథకాలను బిఆర్ఎస్ కార్యకర్తలే తీసుకుని వెళ్లాలని ఎమ్మెల్సీ కవిత సూచించారు. తెలంగాణ రైతాంగం కోసం కాళేశ్వరం లాంటి భారీ సాగునీటి ప్రాజెక్టలను నిర్మించి, కోటి ఎకరాలకు సాగునీరు అందించిందని అన్నారు. ఈ ప్రాజెక్టును సక్రమంగా వినియోగించుకోలేని నేతలు పాలకులుగా ఉన్నారని అన్నారు. రైతు బీమా, రైతుబంధు, 24 గంటల ఉచిత కరెంట్ సరఫరా చేస్తూ రైతన్నలకు అన్నం పెట్టిన ఘనత కెసిఆర్‌దని అన్నారు. అయితే ఇప్పుడు రేవంత్ ప్రభుత్వం రైతాంగానికి సున్నం పెడుతుందని ఎమ్మెల్సీ కవిత తీవ్రంగా మండిపడ్డారు. ఏటా కోటి ఉద్యోగాలు అంటూ మభ్యపెట్టి ఇప్పుడు మొహం చాటేస్తున్నారని మోఈపై విమర్శలు గుప్పించారు. ఈ విషయాలపై బీజేపీ నేతలను గ్రామాల్లో నిలదీయాల్సిన బాధ్యత తమ కార్యకర్తలపై ఉందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం కాళేశ్వరం సాగునీటి ప్రాజెక్టను ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్మించిందని, దీన్ని అడ్డుకునేందుకు ప్రతిపక్ష నేతలు ఎన్నో ప్రయత్నాలు చేశారన్నారు. మల్లన్న సాగర్ ప్రాజెక్ట్ పూర్తికావడంతో లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. ఇదే మల్లన్న సాగర్ నుంచి నిజాంసాగర్‌కు కాళేశ్వరం జలాలను మళ్లించి ఉమ్మడి నిజామాబాద్ జిల్లాను సస్యశ్యామలం చేయడం కోసం కెసిఆర్ ప్రణాళికలు రచించారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల నిజామాబాద్ కూడా లబ్ది పొందుతుందని భావించారని అన్నారు. ప్రాజెక్టను పూర్తిచేసి తెలంగాణ రైతులకు గోదావరి జలాలతో పంటలు పండేవిధంగా చూశారని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు దేశంలో ఎక్కడా జరగడం లేదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అనేక పనులు చేసినప్పటికీ తెలంగాణలోని కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు విషం చిమ్మే కార్యక్రమం చేస్తున్నారని అన్నారు. తెలంగాణను అవమానించిన, నిధులు ఇవ్వకపోవడాన్ని రాష్ట్రంలోని బీజేపీ నేతలు అధిష్ఠానాన్ని ఎందుకు నిలదీయడం లేదని కవిత ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల జిల్లా వ్యవసాయరంగ ముఖచిత్రం మారిందని అన్నారు. రూ.300 కోట్లతో నిజాంసాగర్ ప్రాజెక్ట్ కాలువలను ఆధునికీకరించామని అన్నారు. కాళేశ్వరం ప్యాకేజీ 22 ద్వారా రూ.1500 కోట్లతో నాలుగు నియోజకవర్గాలకు 1 లక్ష 82 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు పనులు చేపట్టామని అన్నారు. మంజీరాపై రూ.476 కోట్లతో నాగమడుగు ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేశామన్నారు. ఇలా జిల్లాను వ్యవసాయ రంగంలోనే కాకుండా అన్ని రంగాల్లో అభివృద్ధి చేసామని అన్నారు. కాంగ్రెస్ ఎంపీలు ఉన్నా ప్రజల పక్షాన పార్లమెంట్‌లో బీజేపీ ప్రభుత్వాన్ని నిలదీసే ధైర్యం ఏ ఒక్కరికీ లేకపోయిందన్నారు. తెలంగాణ ప్రజల పక్షాన కాకుండా దేశ ప్రజల సమస్యలపైన టీఆర్ఎస్ కేంద్రంనైన, ప్రధాని నరేంద్రమోదీనైనా నిలదీసేందుకు వెనకాడబోమని కవిత అన్నారు.

# మిర్చి రైతుల నుండి ప్రభుత్వమే కొనుగోలు చేయాలి



## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు డిమాండ్

గుంటూరు, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 24: మిర్చికి క్వింటాకు 20 వేల రూపాయల కనీసం మద్దతు ధర లేకపోతే రైతులు నష్టపోయే పరిస్థితి ఉన్నదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు పేర్కొన్నారు. గుంటూరు మిర్చి యార్డులో వి.శ్రీనివాసరావు పర్యటించి రైతులు, వ్యాపారులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మద్దతు ధర లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మిర్చి రైతులు తమ గోడును వెలిబుచ్చారు. పంట పండించేందుకు పెట్టిన ఖర్చులు కూడా రావడం లేదన్నారు. తెచ్చిన అప్పులు కూడా తీరక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. క్షేత్ర స్థాయిలో రైతుల పరిస్థితులను పరిగణలోకి తీసుకొని, ప్రభుత్వమే నేరుగా రైతులదగ్గర నుండి పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. విత్తనాలు, పురుగుల మందులు నాణ్యమైనవి సబ్సిడీతో ప్రభుత్వమే సరఫరా చేయాలని ఆయనకోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు, రైతు సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరాశ్రయులకు అన్నదానం

కమాన్‌పూర్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 24: రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరుడు దుదెల శీను బాబు పుట్టినరోజు సందర్భంగా నిరాశ్రయులకు అన్నదాన కార్యక్రమాన్ని కమాన్ పూర్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇనగంటి రామారావు పీట్ల గోపాల్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మన అంతర్యామి ఫస్ట్ ఆధ్వర్యంలో ఆకలితో అలమటిస్తున్న అన్నార్తులకు నిరాశ్రయులకు వీధి యాచకులకు అన్నదాన కార్యక్రమాన్ని ఇనగంటి రామారావు పీట్ల గోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అన్నదానానికి సహకరించిన ఇనగంటి రామారావుకు పీట్ల గోపాలులకు ధన్యవాదాలు తెలిపారు.



మెదక్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 24: ఉపాధ్యాయులు ఆశీర్వదించి శాసనమండలికి పంపిస్తే వారి గొంతుకగా పనిచేస్తానని టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మామిడి సుధాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం మెదక్ లో ఏర్పాటుచేసిన విలేకర్లతో మాట్లాడారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేస్తే మూడోస్థానంలో నిలిచానని, ఈ సారి కూడా ఆశీర్వదించాలని కోరారు.తనను ఎమ్మెల్సీ గా గెలిపిస్తే ఆరు నెలల్లో మహిళా టీచర్లందరికి ఫ్రీ గా ఎలక్ట్రిక్ వెహికిల్స్ అందజేస్తానని స్పష్టం చేశారు. కార్పొరేట్, రియల్ రియల్ ఎస్టేట్ వ్యాపారాలు ప్రధాన పార్టీల అభ్యర్థులుగా బరిలో నిలుస్తున్నారని, వారికి ఓటేస్తే ఫోన్ కూడా ఎత్తే పరిస్థితి ఉండదన్నారు.అన్ని రెసిడెన్షియల్ స్కూల్స్ కు గమనిస్తుందని, డబ్బులు తీసుకోని ఓటేస్తే ప్రతిష్ట దెబ్బతింటుందన్నారు . లాభియింగ్ తో సమస్యలు పరిష్కరిస్తామని కొందరు అభ్యర్థులు చెబుతున్నారని, పోరాటాల తోనే హక్కులు సాదించుకోవచ్చునన్నారు. సీపీఎస్ సాధన కోసం తన టీచర్ ఉద్యోగానికి రాజీనామా చేశానని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల మాదిరిగా గురుకులాల్లో పనిచేసే టీచర్లకు రెండో శనివారం, ఆదివారం సాధారణ సెలవు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తాను ఎమ్మెల్సీ గా గెలిస్తే టీచర్లకు ఏం చేస్తానో బాండ్ పేపర్ రాసిస్తున్నట్లు తెలిపారు. టీచర్లకు పోస్ట్ ద్వారా బాండ్ పేపర్లు పంపానని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల గొంతునొక్కేందుకే కార్పొరేట్ పెట్టుబడులు వస్తున్నారని, టీచర్లంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. టీచర్లు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ప్రతినిధులు నవీన్, సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 24: జర్నలిస్ట్ ల సమస్యలు పరిష్కరించాలని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు అయితబోయిన రాంబాబు గౌడ్, కార్యదర్శి బుక్క రాంబాబు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం నందు అదనపు కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చి అనంతరం మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జర్నలిస్టులకు సరైన న్యాయం జరుగుతుందని భావించినప్పటికీ కెసిఆర్ ప్రభుత్వంలో ఎలాంటి న్యాయం జరగలేదని అలాగే ఈ ప్రభుత్వంలోనైనా అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. జర్నలిస్టుల పైన రాష్ట్రంలో అనేక దాడులు జరుగుతున్నాయని జర్నలిస్టుల పై దాడులు జరగకుండా ప్రత్యేక చేర్చి,అందులో పని చేస్తున్న జర్నలిస్ట్ లకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అన్ని జిల్లా కేంద్రంలోని కలెక్టర్లకు వినతి పత్రం ఇచ్చామని ఇకనైనా ప్రభుత్వాలు కళ్ళు తెరిచి జర్నలిస్ట్ కు న్యాయం చేసే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు అయితబోయిన రాంబాబు గౌడ్, జిల్లా కార్యదర్శి బుక్క రాంబాబు, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్వాయి జానయ్య, నాయిని శ్రీనివాస రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చలిగంటి పుల్లారావు, జిల్లా సహాయ కార్యదర్శి ఎరుకల సైదులు గౌడ్, ఎలక్ట్రాన్ మీడియా అధ్యక్షులు లింగాల సాయి, కార్యదర్శి నందిపాటి సైదులు, కోశాధికారి వేల్పుల ప్రవీణ్, రూథర్ బిక్షం, కృష్ణమూర్తి, పరమేష్, పుట్ట రాంబాబు, గూడపూరి ప్రభాకర్, షేక్ ఆసిఫ్, వల్దాస్ శంకర్, భాస్కర్, సురేష్, కంచర్ల సురేందర్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలి

## -జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



జగిత్యాల, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 24: ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల గోడ ప్రతిని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్, ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ మధు సూదన్ తో కలిసి సోమవారం కలెక్టరేట్లో ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. ఈనెల 24 నుండి మార్చి 1వ తేది వరకు దేశవ్యాప్తంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో "ఫైనాన్షియల్ లిటరసీ - ఉమెన్స్ ప్రాస్పారిటి (ఆర్థిక అక్షరాస్యత - మహిళల ఆర్థిక సమృద్ధి) అనే అంశంపై నిర్వహించనున్న ఆయన తెలిపారు. ఆర్థిక అక్షరాస్యతపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకొని ఆర్థిక క్రమ శిక్షణ పాటిస్తూ ఆర్థిక వృద్ధి సాదించాలని ఆకాంక్షించారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చిన ఫోన్లకు ఎవరూ స్పందించవద్దని, తమ వ్యక్తిగత, బ్యాంక్ ఖాతాల వివరాలు, ఏటిఎం కార్డు, పిన్,ఓటిపి నంబర్లు ఎవరితో కూడా చెప్పవద్దని సూచించారు. ఆర్థిక అక్షరాస్యతపై విరివిగా అవగాహన సదస్సులు తప్పకుండా నిర్వహిస్తామని, రోజు రోజుకూ పెరుగుతున్న సైబర్ మోసాలను నివారించడానికి మరీ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక సదస్సులను నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్ తెలిపారు.

# మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ



వేములవాడ, యదార్థవాది, ప్రతినిధి 24: వేములవాడ రాజన్నను దర్శించుకునే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.. ఈనెల 25,26,27 తేదీల్లో జరుగు మహాశివరాత్రి జాతరకు దేశం నలుమూలల నుండి తరలివచ్చే వేలాదిమంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, దేవాలయ పరిసర ప్రాంతాలను,దర్శన ప్రదేశాలు, ధర్మగుండం, శివర్చన జరుగు ప్రదేశం,వీఐపీ పార్కింగ్, జనరల్ పార్కింగ్ ప్రదేశాలను, పరిశీలించి భారీ కేటింగ్ ఏర్పాటు చేయాలని, భారీ సంఖ్యలో వచ్చే వాహనాల వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ డైవర్షన్స్, వాహనాలను క్రమ పద్ధతిలో పార్కింగ్ చేయడానికి తగు ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఎస్పీ వెంట పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ఆలయ ఈఓ వినోద్ , ఈఈ రాజేష్, డి ఈ మైపాల్ రెడ్డి, ఏఈ రామ్ కిషన్ రావు, ఏఈఓ లు శ్రవణ్ కుమార్, జి అశోక్ కుమార్, ఆలయ సిబ్బంది ఉన్నారు.

# రాజన్న భక్తులకు మెరుగైన వసతులు కల్పిస్తున్నాం

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 24: రాజన్న భక్తులకు మెరుగైన వసతులు కల్పిస్తామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. సోమవారం మహాశివత్రి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి రాజరాజేశ్వర దేవస్థానంలో అన్నదాన సత్రం,రాజన్న జల ప్రసాదాన్ని పరిశీలించారు.. అన్నదాన సత్రంలో వంట గది పరిశీలించారు.. భక్తులను వారి యోగక్షేమాలు, అన్నం కూరలు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు.. జల ప్రసాదం వద్ద ఓపెన్ డ్రైన్ ను పూడ్చాలని సూచించారు.. ఆలయ పరిసరాల్లో శానిటేషన్ ఎప్పటికప్పటికప్పుడు చేయాలని తెలిపారు.. అనంతరం బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనులను పరిశీలించారు..

# పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసిన ఉద్యోగులు



మెదక్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 24: పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కను ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మెదక్ కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లో పలువురు ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు మాట్లాడుతూ మాట్లాడుతూ జిల్లాలో 118 ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించాల్సి ఉండగా ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కలెక్టరేట్ ఆవరణలో ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్లో 65 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. ఓటింగ్ పూర్తయ్యే వరకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఓటింగ్ వివరాలను నోడల్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ నవీన్ సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# దేవాలయ అభివృద్ధికి చిరు సహాయం

## పిల్లలమర్రి శివాలయ అభివృద్ధికి చల్లా లక్ష్మికాంత్ రూ 40 వేలు వితరణ



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 24: పిల్లలమర్రి చారిత్రక దేవాలయాల అభివృద్ధికి సహకరించడం అభినందనీయమని దేవాలయ కమిటీ చైర్మన్ గవ్వ వెంకటకృష్ణారెడ్డి అన్నారు. సూర్యాపేట ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్ పిల్లల మర్రి మహాదేవ నామేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో మారేడు చెట్టు చుట్టూ రూ 40 వేల వ్యయంతో రెయిలింగ్ పనులు చేయించారు. సోమవారం పూర్తయిన పనులను చల్లా లక్ష్మీకాంత్ శృతి దంపతులు పరిశీలించి త్రికూటాలయంలో శివయ్యకు పంచామృతాలతో అభిషేకం చేశారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటి చైర్మెన్ గవ్వ వెంకటకృష్ణారెడ్డిని సన్మానించారు.

# లగడపాటి దారిలో కేశినేని నాని, కాకపోతే చిన్న ట్విస్ట్

విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 24: బెజవాడలో రాజకీయ నేతలు ఓడిపోతే రాజకీయాలకు దూరమైనట్టేనా? కాంగ్రెస్ మాజీ ఎంపీ లగడపాటి దారిలోనే కేశినేని నాని నడుస్తున్నారా? కేశినేని నాని కామెంట్స్ వెనుక అసలేం జరుగుతోంది? నాని చూపంతా కమలంపై పడిందా? పదవి లేకపోయినా.. ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎందుకన్నారు? ఇదే చర్చ ఏపీ రాజకీయాల్లో సాగుతోంది. విజయవాడ మాజీ ఎంపీ కేశినేని నాని తిరిగి రాజకీయాల్లో యాక్టివ్ అవుతున్నట్లు కనిపిస్తోంది. విజయవాడ పార్లమెంట్ సెగ్మెంట్లో తిరువూరు, నందిగామ, మైలవరం ప్రాంతాల్లో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉన్నట్లు తెలుస్తోంది. వచ్చే ఎన్నికల కోసం ఇప్పటి నుంచే గ్రౌండ్ ప్రిపేర్ చేసుకున్నట్లు ఓ టాక్ నడుస్తోంది. తాను బరిలోకి దిగుతానని సన్నిహితుల వద్ద ఆయన చెప్పినట్టు ఓ ఫీలర్ బెడవాడ పొలిటికల్ సర్కిల్స్ లో హంగామా చేస్తోంది. ఆయన ఏ పార్టీ వైపు వెళ్తారు అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. చిరంజీవి పెట్టిన ప్రజారాజ్యం పార్టీతో రాజకీయాల్లోకి వచ్చారు కేశినేని నాని. కొద్దిరోజుల తర్వాత ఆ పార్టీకి గుడ్ బై చెప్పేశారు. కొత్త పార్టీ కంటే పాత పార్టీలే బెటరని భావించారు. ఆ తర్వాత టీడీపీలోకి ఎంట్రీ ఇచ్చారు. 2014, 19 ఎన్నికల్లో టీడీపీ నుంచి ఎంపీగా గెలిచారు. తన జిల్లాకు చెయాల్సిన పనులు చేపట్టారు. కాకపోతే రెండుసార్లు ఎంపీగా గెలవడంతో తనకు తిరుగులేదని భావించారు. ఆ తర్వాత పార్టీకి వ్యతిరేకంగా గళం వినిపించారు. గత ఎన్నికల ముందు వైసీపీ తీర్థం పుచ్చుకున్న ఆయన, తన తమ్ముడు శివనాథ్ చేతిలో ఓటమి పాలయ్యారు. ఆనాటి నుంచి రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు.లేటెస్ట్‌గా నందిగామలో జరిగిన ఓ కార్యక్రమంలో మాజీ ఎంపీ కేశినేని నాని పాల్గొన్నారు. తాను రాజకీయాల నుంచి తప్పుకున్నానని, కాకపోతే ప్రజా సేవ మాత్రం వీడలేదన్నది ఆయన మాట. పదవిలో లేకపోయినా ప్రజలకు నిత్యం అందుబాటులోనే ఉంటానని తన మనసులోని మాట బయపెట్టారు. గడిచిన పదేళు ఎవరి దగ్గర కప్పు టీ కూడా తాగకుండా పని చేశానని తన గురించి కాసింత మంచి మాటలు చెప్పుకొచ్చారు.ప్రస్తుతం కేశినేని నాని చూపు బీజేపీపై పడింది. ఎంపీగా ఉన్న పదేళ్ల



కాలంలో బీజేపీ నేతలతో ఆయనకు మంచి సంబంధాలు ఉన్నాయి. ఈ సంబంధాలను ఉపయోగించుకుని కాషాయం పార్టీలో చేరాలని భావిస్తున్నట్లు నాని అనుచరుల మాట. మరోవైపు ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరితో ఆయన ఇప్పటికే మంతనాలు చేసినట్టు తెలుస్తోంది. ఈ విషయమై పార్టీ హైకమాండ్ తో ఆయన చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.కూతురు శ్వేతకు రాజకీయ భవిష్యత్తు ఇవ్వడం కోసం ఆయన బీజేపీని ఎంచుకున్నట్లు వార్తలు లేకపోలేదు. కేశినేని నాని చేరికను టీడీపీ అంగీకరిస్తుందా? అనేది ఇక్కడ ఆసక్తికరమైన విషయం. ఒకవేళ కేశినేని నాని బీజేపీ తీర్థం పుచ్చుకుంటే విజయవాడ రాజకీయాలు మరింత ఆసక్తికరంగా మారే అవకాశాలున్నాయి. ఒక్కసారి విజయవాడ ఎంపీ నియోజకవర్గం విషయానికొస్తే.. విజయవాడలో కంటిన్యూగా రెండుసార్లు ఎంపీగా గెలిచినవారు ఆ తర్వాత రాజకీయాలకు దూరమైన సందర్భాలు ఉన్నాయి. గతంలో ఉపేంద్ర రెండుసార్లు (1996, 1998) కాంగ్రెస్ ఎంపీగా గెలిచారు. ఆ తర్వాత రాజకీయాలకు దూరమయ్యారు. మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్ కూడా అంతే. 2004, 2009 ఎన్నికల్లో ఎంపీగా గెలిచారు. ఆ తర్వాత ఆయన గుడ్ బై చెప్పేశారు. ఇప్పుడు మాజీ ఎంపీ కేశినేని నాని వంతైంది. ఆయన కూడా 2014, 2019 ఎన్నికల్లో ఎంపీగా గెలిచి పార్లమెంటులో అడుగుపెట్టారు. ఈ క్రమంలో కేశినేని కూడా రాజకీయాలకు దూరమయ్యారు.

# భారీగా పెరిగిన ఎక్స్ చార్జీలు

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 24: భారత ఎక్స్ యూజర్లకు ప్రపంచ కుబేరుడు ఎక్స్ సీఈవో ఎలాన్ మస్క్ పెద్ద షాక్ ఇచ్చాడు. ఎక్స్ ప్రీమియం + సబ్‌స్క్రిప్షన్ ధరలను భారత్‌లో భారీగా పెంచేశాడు. ఈ పెంపుతో గతంలో ఉన్న ధరలకు ఈ ధరలు రెంట్టిపు కానున్నాయి. మరోవైపు ఇప్పటికే ఒకసారి ఎక్స్ ప్రీమియం + చార్జీలను పెంచారు. మూడు నెలల వ్యవధిలో రెండోసారి చార్జీలు పెంచేశారు. మస్క్ తీరుపై ఎక్స్ యూజర్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గ్రోక్3 ఏఐ విడుదల తర్వాత ఎక్స్ ప్రీమియం + సబ్‌స్క్రిప్షన్ చార్జీలు పెంచడం గమనార్హం.మస్క్‌కు చెందిన ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్కు సంబంధించిన స్టార్టప్ సంస్థ ఎక్స్‌ఏఐ తాజాగా గ్రోక్3 సేవలను అందుబాటులోకి తెచ్చింది. ఇక ఈ ఎక్స్‌ఏఐని వినియోగించాలంటే ఎక్స్ ప్రీమియం ప్లస్ సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాల్సి ఉంటుంది. ఈ విషయాన్ని గ్రోక్3 ప్రారంభించిన సమయంలోనే మస్క్ వెల్లడించాడు. ఈ నేపథ్యంలో తాజాగా ప్రీమియ్ + సబ్‌స్క్రిప్షన్ ధరలు పెంచేశారు.ఇప్పటి వరకు ఇండియాలో ప్రీమియమ్ + సబ్‌స్క్రిప్షన్ ధర నెలకు రూ.1,750గా ఉంది. తాజా పెంపుతో అది రూ.3,470కి చేరింది. అంటే ఈ ప్లాన్ ధరలు దాదాపు రెట్టింపు పెరిగాయి. ఇక ఏడాది మొత్తానికి తీసుకునే ప్లాన్ ధరను రూ.18,300 నుంచి రూ.34,340కి పెంచింది. అంటే ఈ ప్లాన్ ధరలు దాదాపు రెట్టింపయ్యాయి. అయితే ట్విట్టర్‌ను కొనుగోలు చేసిన ఎలాన్ మస్క్. ఆ తర్వాత అందులో ఎన్నో సంచలన మార్పులు చేశారు. ఈ క్రమంలోనే ట్విట్టర్‌ను కొనుగోలు చేసిన వెంటనే దానిపేరు ఎక్స్ గామార్చేశారు. తర్వాత ఎక్స్‌నుంచి ఆదాయం సమకూర్చుకునేందుకు 2020 అక్టోబర్‌లోనే మొదటిసారి 6పీమియం + సబ్‌స్క్రిప్షన్‌ను ప్రవేశపెట్టారు. అయితే మొదట ప్రీమియం + ప్లాన్ ధర చాలా తక్కువగా నిర్ణయించారు. 2023 అక్టోబర్‌లో రూ.1,300గా ఉన్న ఎక్స్ ప్రీమియం + సబ్‌స్క్రిప్సన్ ధర.. ఆ తర్వాత 2024 డిసెంబర్‌లో రూ.1,750కి పెంచారు. తాజాగా మూడు నెలల వ్యవధిలోనే మరోమారు ప్లాన్ ధర పెంచారు. రూ.1,750 నుంచి ఒక్కసారి రూ.3,470కి పెంచడంతో యూజర్లపై భారం పడనుంది. అయితే ఎక్స్‌లో ఇతర ప్లాన్‌ల ధరలు మాత్రం పెంచకపోవడం ఊరటనిచ్చే అంశం. బేసిక్ సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ ధర ప్రస్తుతం నెలకు రూ.244గా నిర్ణయించారు. ఇక ప్రీమియం + సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ ధర నెలకు రూ.650గా ఉంది. యాడ్?ఫ్రీ ఎక్స్‌పీరియన్స్, సుదీర్ఘ పదాలు రాసే అవకాశం ఈ ప్రీమియం ప్లాన్ల ద్వారా ఎక్స్ యూజర్లకు లభిస్తుంది.






హైదరాబాద్, యదార్ధవాది ప్రతినిధి, ఫిబ్రవరి 24: సదరం సేవలు మరింత సులభం కానున్నాయి. మీ సేవ కేంద్రాల్లో స్లాట్ నమోదు చేసుకొని వేచిచూసే భాధలు దూరం కానున్నాయి. స్వయంగా దివ్యాంగులే ధరఖాస్తు చేసుకునేలా కేంద్రం కొత్తగా యూనిక్ డిసెబిలిటీ ఐ.డీ (యూడీఐడీ) పోర్టల్ ను అందుబాటులోకి తెచ్చింది. ఈ పోర్టల్ లో సదరం సర్టిఫికేట్ లేనివారు కొత్తగా ధరఖాస్తు చేసుకోవచ్చు. సమగ్ర వివరాలతో పాటు ఫాస్ పోర్ట్ సైజ్ ఫోటో, సంతకం ఆధార్ లేదా మరేదైనా గుర్తింపు కార్డును అప్ లోడ్ చేయాల్సి వస్తుంది. అనంతరం సదరం శిబిరం జరిగే స్థలాన్ని ఎంపిక చేసుకొని అప్లికేషన్ సబ్మిట్ చేస్తే సరిపోతుంది. ఆ ధరఖాస్తును అధికారులు పరిశీలించి సదరం క్యాంపునకు ఎప్పుడు హాజరు కావాలనే వివరాలను ధరఖాస్తుదారుని మొబైల్ ఫోన్ కు పంపుతారు. శిబిరంలో సంబంధిత వైద్య నిపుణులు మెడికల్ రిపోర్టులను పరిశీలించి వైకల్యాన్ని

వారికి కూడా స్మార్ట్ కార్డులను జారీ చేస్తున్నారు.

**పెరిగిన సేవలు..:** ఇప్పటి వరకు మీ సేవ కేంద్రాల్లో సదరం స్లాట్ నమోదు చేసుకునేందుకు కేవలం ఐదు రకాల కేటగిరీల వారికే అవకాశం ఉండేది. ఇప్పుడు కేంద్రం కొత్తగా రూపొందించిన యూడీఐడీ పోర్టల్ లో మొత్తం 21 రకాల కేటగిరీలను చేర్చింది. ఇందులో ప్రధానంగా తలసేమియా, ఆటిజం, యాసిడ్ భాదితులు, న్యూరో సంబంధిత బాధితులు కూడా సదరం కోసం ధరఖాస్తు చేసుకోవచ్చు.

**దివ్యాంగులకు యూడీఐడీ కార్డులు..:** దివ్యాంగులకు వైకల్య శాతం తెలియజేసేందుకు జారీచేస్తున్న సదరం దృవపత్రాల స్థానంలో కొత్తగా యూడీఐడీ (యూనిక్ డిసేబిలిటీ కార్డు) జారీ చేయనున్నారు. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఇవి అందుబాటులో ఉండగా మన రాష్ట్రంలో మార్చి నెల నుంచి అమల్లోకి తెస్తున్నారు. ఇప్పటికే ఈ కార్డులను కొందరు పొందుతుండగా ఇక నుంచి సదరం శిబిరానికి వచ్చే దివ్యాంగులందరికీ అందజేయనున్నారు. వైకల్య శాతం ఆధారంగా

**డిజిటల్ సంతకాలు..:** దివ్యాంగులు ఎప్పటిలాగే జగిత్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్వహించే సదరం శిబిరానికి హాజరు కావాల్సి ఉంటుంది. ఇందుకోసం మీ-సేవ కేంద్రాల్లో స్లాట్ బుకింగ్ చేసుకోవాలి. గతంలో మాదిరిగానే పరీక్షల అనంతరం ఆన్ లైన్ లో వివరాలు నమోదు చేస్తారు. దివ్యాంగుల పూర్తి సమాచారం వైకల్య శాతం వైద్యుల లాగిన్ కు చేరుతుంది. ఒకసారి వివరాలు అన్ని సరిగా ఉన్నాయో లేదో అని సరిచూసుకొని అప్లోడ్ కొట్టగానే కార్డు మంజూరవుతుంది. కార్డును జారీచేసే వారి సంతకం డిజిటల్ లో ఉంటుంది. ఇవి నేరుగా పోస్ట్ ద్వారా వస్తాయి. ఒకసారి వైకల్య శాతం నమోదు చేస్తే వాటిని పెంచడం తగ్గించడం ఉండదు. దాని ప్రకారమే ప్రభుత్వం ఫించన్ ను మంజూరు చేస్తుంది. ఈ ప్రక్రియ అంతా ఆన్ లైన్ లో చేస్తారు. పొరపాట్లకు ఆస్కారం ఉండదు. ఈ విషయమై తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థ దీనిపై పూర్తి స్థాయిలో మార్గదర్శకాలు విడుదల చేయనుంది.. శాశ్వత ప్రాతి పదికన జారీ చేసే యూడీఐడీ కార్డు దేశం మొత్తం పనిచేస్తుందని తెలుస్తోంది.



హుస్నాబాద్, యదార్ధవాది ప్రతినిధి, ఫిబ్రవరి 24: స్వయం సహాయక సంఘాల మహిళలను బలోపేతం చేయడానికి హుస్నాబాద్ ఇన్నోవేషన్ పార్క్ ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టరు ఎం. మను చౌదరి తెలిపారు. సోమవారం కోహెడ మండలంలోని సముద్రాల గ్రామ రైతు వేదికకు సమీపంలో సుమారు 11 ఎకరాల భూ విస్తీర్ణంలో హుస్నాబాద్ ఇన్నోవేషన్ పార్క్ ఏర్పాటు కొరకు ముందస్తు పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. హైదరాబాదులోని ఐటీ హబ్ కొన్ని స్టార్టప్ కంపెనీలు హుస్నాబాద్ ఇన్నోవేషన్ పార్కులో పలు యూనిట్లలో ఇక్కడ స్థాపించి స్థానిక ఎస్ ఎచ్ జి మహిళలకి ఉపాధి అందించనున్నట్లు తెలిపారు. ఈ పార్క్ నిర్మాణ పనులు ఐటీ హబ్ ఆవేశ సస్టేనబిలిటీ ఫౌండేషన్ వారి అధ్వర్యంలో లో అతి త్వరలో నిర్మాణం పూర్తి అవుతుందని తెలిపారు. ఈ పార్క్ లో జ్యూట్ బ్యాగ్స్, క్లాత్ బ్యాగ్స్, పేపర్ ప్లేట్స్, ప్లాస్టిక్ వేస్ట్ తో టైల్స్ ఇటుకల తయారీ, ప్లాస్టిక్ రహిత వాటర్ బాటిల్ తయారీ ఇతరత్రా పరిశ్రమలు నెలకొల్పి స్థానిక ఎస్ ఎచ్ జి మహిళలకి ఉ పాధి అందించడం తో పాటు తయారి వస్తువులకు వ్యాపార లావాదేవిలు సైతం చూపించడం జరుగుతుందని తెలిపారు. ఈ పార్క్ కోసం విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రణాళిక రూపొందించి ఎస్టిమేట్ ప్రిపేర్ చేసి కనెక్షన్ ఇవ్వాలని విద్యుత్ శాఖ ఏ ఈ కి తెలిపారు. నీటి కొరకు బోరు బావులు తవ్వించాలని నీటి పడని ఎడల మిషన్ భగీరథ పైప్ లైన్ వేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తి కాగానే భూమి పూజ చేసి పార్క్ పనులు మొదలు పెట్టాలని సూచించారు. భూ సమస్యలు ఎదురైతే రెవెన్యూ అధికారులు పరిష్కరించాలని తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్డీవో రామ్మూర్తి, అడిషనల్ డిఆర్డిఓ మదుసుదన్, ఆవేశ సస్టేనబిలిటీ ఫౌండేషన్ ప్రతినిధి అక్షయ్, తహశీల్దార్ సురేఖ, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ పోలింగ్ విధుల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

మెదక్, యదార్ధవాది ప్రతినిధి, ఫిబ్రవరి 24: శాసనమండలి ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని, అందుకు సంబంధించిన పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ విధానంపై ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలు, తహసీల్దార్ లకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జిల్లాలోని పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలను నిర్వహించనున్నట్లు తెలిపారు.అన్ని పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలను నిర్వహించాలన్నారు. ఓటింగ్ గోప్యతను ఖచ్చితంగా అమలయ్యేలా చూడాలని, ఎన్నికల రోజు ముందు (ఈ నెల 26న) ఉదయం 09 గంటలకు జిల్లలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి సకాలంలో చేరుకొని, తమకు కేటాయించిన ఎన్నికల సామగ్రిని సరిచూసుకొని, ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలన్నారు. ఎన్నికల సంఘం గుర్తించిన 14 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకదానిని ఓటరు ఓటు వేయడానికి తమ వెంట తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. ఈ గుర్తింపు కార్డులలోని చివరి 4 అంకెలను సంబంధిత ఫార్మ్ లలో అధికారులు నమోదు చేయాలన్నారు. మొదటగా ఓటరు పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశించగానే ఓటరు వివరాలను సరిపోల్చి, ఎడమ చేతి చూపుడు వేలుకు సిరాను పూయాలన్నారు. అందులు, ఆసక్తులు ఓటర్లకు సంబంధించి..18 సంవత్సరాలు నిండిన వారిని సహాయకులుగా ఓటు వేయడానికి అనుమతించాలన్నారు. వీరికి సాధారణానికి భిన్నంగా కుడి చేతి చూపుడు వేలుకి సిరాను రాయల



న్నారు. వీరి నుంచి సంబంధిత ధృవీకరణను తీసుకోవాలన్నారు. ఎన్నికలు ప్రారంభం కాగానే ప్రతి రెండు గంటలకోసారి నమోదైన ఓటింగ్ వివరాలను పైఅధికారులకు అందజేయాలన్నారు. ఓటింగ్ ప్రక్రియ పూర్తయిన వెంటనే సామగ్రిని జాగ్రత్తగా నిర్దేశిత ప్రదేశాలకు చేర్చాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో తమ ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించి, ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరిస్తూ పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, పోలింగ్ ఏజెంట్ లను ఫార్మ్ 10 ద్వారా పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించాలని, ఫార్మ్ 16, పేపర్ సీల్ అకౌంట్, పీఓ డైరీలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని, బ్యాలెట్ బాక్స్ సీలింగ్ అనేది అత్యంత ప్రాధాన్యమైందని, సీలింగ్ విధానాన్ని కట్టుదిట్టంగా నిర్వహించాలన్నారు.

వెబ్ కాస్టింగ్ ద్వారా ప్రతి పోలింగ్ కేంద్రాన్ని పర్యవేక్షిస్తామని వెల్లడించారు. పీఓ ఇచ్చిన వాయిలెట్ పెన్ కాకుండా ఇతర రంగుల పెన్నులు వాడితే బ్యాలెట్ చెల్లుబాటు కాదని ఆయన స్పష్టం చేశారు. అంతకుముందు ఎన్నికలకు ముందు, పోలింగ్ సమయంలో, పోల్ తర్వాత నిర్వహించవలసిన విధులపై అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. పోలింగ్ ప్రక్రియకు వినియోగించే బ్యాలెట్ బాక్సులు, అన్ని రకాల ఫార్మ్ లతో పాటు నమూనా ఓటింగ్ ప్రక్రియను వివరించి, వారిచే సాధన చేయించి, అవగాహన కల్పించారు. అనంతరం అధికారుల సందేహాలను మాస్టర్ ట్రైనర్ తూప్రాన్ ఆర్డీవో జయ చంద్ర రెడ్డి నివృత్తి చేశారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా సైన్సు అధికారి రాజిరెడ్డి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు, తహసీల్దార్ లు, ఎన్నికల విభాగం సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ మంద కృష్ణకు ఇష్టం లేదు

హైదరాబాద్, యదార్ధవాది ప్రతినిధి, ఫిబ్రవరి 24: ఎస్సి వర్గీకరణ చేయడం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష మాదిగకు ఇష్టం లేనట్లు ఉందని ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ , కాంగ్రెస్ నాయకుడు పిడమర్తి రవి ఆరోపించారు. హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో మాదిగ సంఘాల జేఏసీ ఏర్పాటు చేసిన సమావేశంలో పిడమర్తి రవి మాట్లాడారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఎస్సి వర్గీకరణ సమస్యను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూస్తుంటే , దానిని అడ్డుకొని విధంగా మందకృష వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మాదిగలందరు కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని , మందకృష మాత్రం బిజెపి వైపు ఉన్నారని అన్నారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆయన మద్దతు ఎవరికో అనేది స్పష్టం చేయాలన్నారు. లక్షల డప్పుల కార్యక్రమం వాయిదా మాత్రమే పడిందని... త్వరలో ఆ కార్యక్రమం చేపడతామని మందకృష మాట్లాడుతున్నారని తెలిపారు. ఆయనకు వ్యతిరేకంగా సూటు , బూటు వేసుకొని రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని కాంగ్రెస్ కు మద్దతుగా తాము ర్యాలీ నిర్వహిస్తామని పిడమర్తి రవి స్పష్టం చేశారు.

# నేతల విద్యుత్ పాపాలు !



మసిపూసి మారేడుకాయ చందంగా ఇప్పుడు విద్యుత్ వ్యవస్థ తయారయ్యింది. పట్టణం, గ్రామాల్లో విద్యుత్ కోతలతో రైతులు, సామాన్య ప్రజానీకం నిత్యం కష్టాలు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సి ఉంది. అప్పుడే సమస్యలు తీరుతాయి. గత కెసిఆర్ ప్రభుత్వం నిరంతర విద్యుత్ పేరుతో ఊదరొగట్టింది. అప్పులు చేసి విద్యుత రంగాన్ని కుప్పచేసిన వారు ఇప్పుడు మొసలు కన్నీరు కారుస్తు న్నారు నిజానికి విద్యుత్ బిల్లులు,విద్యుత్ కోతలు ముందునుంచీ తెలుగు రాష్ట్రాలను అతలాకుతలం చేస్తున్నాయి. ఇరు తెలుగు రాష్ట్రాల్లో వివిధ విద్యుత్ సమస్యలు వేధిస్తున్నాయి. గతంలో ప్రభుత్వాలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోలేదు.లోపాలు బయటకు రాకుండా... లోపాల వార్తలను ప్రచురించ కుండా కట్టడి చేయించింది. ఇప్పుడేమో గతంలో అధికారంలో ఉన్న పార్టీ గగ్గోలు పెడుతున్నది. విద్యుత్ అందక ఆందోళనలు చేసిన రైతులు అప్పుడూ ఉన్నారు.. ఇప్పుడు కూడా ఉ న్నారు. ఇప్పుడు అవే వార్తలను బలంగా ప్రచారం చేస్తున్న తీరు గత పాలకుల దుర్నీతిని తెలియ చేస్తోంది. తెలంగాణలో బెటర్మెంట్ ఛార్జీలతో షాక్లు ఇచ్చారు. విద్యుత్ ఛార్జీలను విపరీతంగా పెంచేశారు. ఇక ఎపిలో వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించడంతో పాటు..విద్యుత్ కోతలు ఆందోళనకు గురి చేస్తున్నాయి.. ఛార్జీల పెంపు ఇప్పటికే తడిసి మోపెడు చేశారు. తెలంగాణలో 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్పినా నష్టాలను తట్టుకోలేని విధంగా తయారు చేశారు. గత కెసిఆర్ ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాలు ఆందోళన కలిగించేలా ఉన్నాయి. వినియోగదారులకు దిమ్మతిరిగేల బిల్లులు వస్తున్నాయి. ఒక్కసారిగా వేల రూపాయల విద్యుత్ బిల్లులు చూసి వినియోగదారులు షాక్కు గురవుతున్నారు. కోలుకోలేని విధంగా విద్యుత్ చార్జీలు అప్పుడే పెంచేసారు.. విద్యుత్ వినియోగంలో పెరిగిన లోడ్కు సంబంధించి డెవలప్మెంట్ చార్జీల రూపంలో సెక్యూరిటీ డిపాజిట్లు వసూలు చేయడం వంటివన్నీ చేసేశారు. దీనిని కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సవరించాల్సి ఉంది. కిలోవాట్ లోడ్ జీఎస్టీతో కలుపుకుని సుమారు రూ.1500 డెవలప్మెంట్ చార్జీలు వడ్డించినట్లు నాటి విద్యుత్శాఖ అధికారులు చెప్పారు. బాయిలకాడ మీటర్లు పెట్టమని చెబుతూ వచ్చిన కెసిఆర్..ఇలా గృహ వినియోగ దారులపై ఎడాపెడా ఛార్జీలు వేసి ముక్కు పిండి వసూలు చేయించారు. ఘనత వహించిన పాలకుల కాలంలో వందల్లో వచ్చే బిల్లులు వేల రూపాయల్లో వచ్చాయి. వివిధ ఛార్జీల పేరుతో అదనపు బాదుడు సామాన్య, మధ్య తరగతి ప్రజలను షాక్కు గురిచేసాయి. వీటిని సవరించాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఎపిలో కూడా జగన్ హయాంలో విద్యుత్ చార్జీల భారం మోపారు. వాటిని కూడా అధికారంలోకి వచ్చిన టిడిపి సవరించడం లేదు. ఇళ్లలో ప్రతినెల రూ.200 నుంచి రూ.500లోపు విద్యుత్ బిల్లులు వస్తుండేవి. డెవలప్మెంట్ చార్జీలు ఒక్కసారి మాత్రమే వస్తాయని అవి తప్పనిసరిగా కట్టాల్సి ఉంటుందని విద్యుత్శాఖ అధికారులు పేర్కొన్నారు. ఈ భారం ఇప్పటికీ పడుతూనే ఉంది. ఇక ఎపిలో పరిస్థితి మరోలా ఉంది. పల్లెల్లో ఎప్పుడంటే అప్పుడు విద్యుత్ కట్ అవుతోంది. 9గంటల వ్యవసాయ విద్యుత్ అమలు కావడం లేదని రైతులు వాపోతున్నారు. విద్యుత్ కోసం రాత్రిళ్లు రైతులు పొలాల వద్ద పడిగాపులు పడుతున్నారు. లోడ్ పెరగడమే కారణం అంటున్న అధికారులు జిల్లాల్లో అనధికార విద్యుత్ కోతలు అమలు చేస్తున్నారు. కరెంటు ఎప్పుడు వస్తుందో ... ఎప్పుడు పోతుందో తెలియక ప్రజలు అల్లాడుతున్నారు. ముఖ్యంగా సమాచారం ఇచ్చేవారు లేకపోవడం తో విద్యుత్ మోటార్ల వద్ద రైతులకు కాలం గడుపుతున్నారు. వేసవి ప్రారంభం కాకుండానే ఇలా ఉంటే మున్ముందు పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు. ఎన్నికల కాలం కావడంతో పట్టించుకునే వారు కరువయ్యారు. చిన్న పరిశ్రమలకూ విద్యుత్ కష్టాలు తప్పడం లేదు. పూర్తిస్థాయిలో వరిసాగుకు నీరు అందటం లేదు. రాత్రిపూట ఫీడర్లు, సబ్స్టేషన్ల వారీగా కరెంటు ఇవ్వడంతో రైతులు వంతుల వారీగా రాత్రిపూటే పొలాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. ఇకపోతే గ్రామీణ ప్రాంతాల్లో అనధికార విద్యుత్ కోతలను అమలు చేశారు. ముఖ్యంగా విద్యుత్ వినియోగం అనూహ్యంగా పెరిగిన సందర్భాల్లో గృహ విద్యుత్ వినియోగదారులకు సాయంత్రం, రాత్రి సమయాల్లో గంటనుంచి రెండుగంటల పాటు అనధికార కోతలు విధిస్తున్నారు. విద్యుత్ లోడ్ పెరిగిన సమయంలో అందుకు అనుగుణంగా డివిజన్ల వారీగా కోతలు విధిస్తున్నారు. రాబోయే రోజుల్లో ఈ కోతలు మరింత పెరిగే అవకాశముందని అధికార వర్గాల సమాచారం. వ్యవసాయ సర్వీసులకూ గంటనుంచి రెండు గంటలపాటు అనధికార కోతలు అమలు చేస్తున్నారు. వ్యవసాయ అవసరాలకు పగటిపూట 9 గంటల పాటు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్న ప్రభుత్వ ప్రకటనలు క్షేత్రస్థాయిలో అమలు కావటం లేదు. పరిశ్రమలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండటం లేదని చెబుతున్నప్పటికీ చిన్నతరహా పరిశ్రమలకు కోతల బెడద తప్పటం లేదు. దీనితో రైతులకు తీవ్ర ఇక్కట్లు తప్పడం లేదు. రబీలో మొక్కజొన్న, జొన్న పంటలూ అధికంగా సాగు చేస్తున్నారు. ఈ పరిస్థితిలో 5గంటలకే కుదిస్తే ఎలాగని రైతులు మండిపడుతున్నారు. గ్రామీణ ప్రాంతంలో 5 గంటల నుంచి 8 గంటలపాటు విద్యుత్ కోత విధిస్తున్నారు. దీంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు గ్రామాల్లో లోవోల్టేజ్ సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారు. వ్యవసాయపంపు సెట్లకు ఉదయం 9గంటల విద్యుత్ సరఫరా చేయాల్సివుంది. అది సక్రమంగా అమలు కాకపోవడంతో మొక్కజొన్న, తెల్లజొన్న, అపరాల సాగుకు వ్యయ ప్రయాసలకోర్చి నీరు పెట్టుకోవాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. పట్టణ ప్రాతాల్లో రోజుమార్చి రోజు ఏదో ఒక ప్రాంతంలో విద్యుత్ లైన్ల మరమ్మతులు చేస్తున్నారు. దీనితో ఐదు గంటలపాటు సరఫరా నిలిపివేస్తున్నారు. వేసవి ప్రారంభం ముందే కోతలు మొదలయ్యాయని ముందు ముందు పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఎస్వీ ప్రాణదానం ట్రస్ట్ కు రూ.10 లక్షలు విరాళం

తిరుమల, యదార్ధవాది ప్రతినిధి, ఫిబ్రవరి 24: హైదరాబాద్ కు చెందిన భక్తుడు శ్రీనివాసులు రెడ్డి టిటిడి ఎస్వీ ప్రాణదానం ట్రస్ట్ కు రూ.10 లక్షల విరాళాన్ని సోమవారం అందించారు.ఈ మేరకు డిడిని టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి కి తిరుమలలోని అదనపు ఈవో కార్యాలయంలో అందించారు. గతంలో టీటీడీలోని వివిధ పథకాలకు సదరు దాత శ్రీనివాసులు రెడ్డి రూ. 30 లక్షలను విరాళంగా అందజేశారు. ఈరోజు ఇచ్చిన రూ.10 లక్షలతో కలిపి మొత్తంగా శ్రీవారికి రూ. 40 లక్షలు అందించినట్లు అయింది. విరాళంగా అందించిన దాత శ్రీనివాసులు రెడ్డిని అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి అభినందించారు.

# పరిశీలనకు ఓటర్ల జాబితా రెడీ

ఏలూరు, యదార్ధవాది ప్రతినిధి, ఫిబ్రవరి 24: తూర్పు- పశ్చిమ గోదావరి జిల్లా పట్టభద్రుల నియోజకవర్గంనకు సంబంధించిన ఓటర్ల జాబితా (నామినేషన్ చివరి రోజు వరకు ఆమోదం పొందిన ఓటర్ల జాబితా) ను రిటర్నింగ్ అధికారి, తూర్పు- పశ్చిమ గోదావరి జిల్లా పట్టభద్రుల నియోజకవర్గం వారి కార్యాలయం నందు మరియు నియోజక వర్గం లోని అందరూ ఎఇఆర్ఓ(ఇఖీూబ)ల కార్యాలయం లలో ఓటర్ల సౌకర్యార్థం వారి వారి పేర్లను పరిశీలించుకొనుటకు పొందుపొరచ బడినవి. తూర్పు- పశ్చిమ గోదావరి జిల్లా పట్టభద్రుల నియోజకవర్గం లోని ఓటర్ల అందరూ సదరు అవకాశాని సద్వినియోగం చేసుకోవాలని తూర్పు- పశ్చిమగోదావరి జిల్లా పట్టభద్రుల నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు.



జయశంకర్ భూపాలపల్లి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 24: జిల్లాలో పని చేస్తున్న ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులందరికి ప్రమాద భీమా పాలసీ కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కు వినతి పత్రం అందించినట్లు టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు క్యాతం సతీష్, సామంతుల శ్యామ్ తెలిపారు. వార్తల సేకరణ కోసం నిరంతరం తిరుగుతూ ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులందరికి ప్రమాద భీమా పాలసీ చేపించించడం కోసం జిల్లా కలెక్టర్ బడ్జెట్ నుండి నిధులు కేటాయించి, మీ చేతుల మీదుగా జిల్లాలో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికి ప్రమాద భీమా పత్రాలను అందించవలసిందిగా కలెక్టర్ కు వినతిపత్రం అందించినట్లు టీ యు డబ్ల్యూ జే (ఐ జే యు ) జిల్లా కమిటీ పక్షాన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజేయు రాష్ట్ర హెల్త్ కమిటీ మెంబర్ సామల శ్రీనివాస్, రాష్ట్ర ఈసీ మెంబర్ విజయ్, ఐజేయు జిల్లా ఉపాధ్యక్షుడు తడక సుధాకర్, టెంజు జిల్లా అధ్యక్షుడు కొంకల సాంబయ్య, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ సమ్మయ్య గౌడ్, జర్నలిస్టులు సాంబయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేర్పించడంతోపాటు కనుబొమ్మలను ట్రిమ్మింగ్ చేయడం, హెయిర్‌స్టైలింగ్ టెక్నిక్స్‌లో కూడా పోలీసు అధికారులకు శిక్షణ ఇస్తున్నారు. ఇందు కోసం ప్రముఖ జపనీస్ కాస్మటిక్స్ బ్రాండ్ షిసీడో నుంచి ప్రొఫెషనల్ మేకప్ కన్సల్టెంట్లను పోలీసు అకాడమీకి రప్పిస్తున్నారు. సమాజంలోని వివిధ వర్గాలకు చెందిన వారితో పోలీసు అధికారులు మెలగాల్సి ఉంటుంది కాబట్టి వారు నీట్‌గా ఉండాల్సిన అవసరం ఉంటుందని పోలీసు అకాడమీ వైస్ ప్రిన్సిపల్ టకేషి సుగీరా చెప్పారు. సమాజంలో సభ్యులుగా, భవిష్యత్ పోలీసు అధికారులుగా వారు నీటుగా, అందంగా ఉండాలన్న ఉద్దేశంతోనే మేకప్ శిక్షణ ఇప్పిస్తున్నట్టు ఆయన తెలిపారు.

# ఎన్నికల సందర్భంగా 48 గంటలు సైలెన్స్ పిరియడ్ అమలు

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





జయశంకర్ భూపాలపల్లి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 24: ఈ నెల 27న జరిగనున్న పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో 48 గంటల సైలెన్స్ పీరియడ్ అమలులో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు. పోలింగ్ సందర్భంగా 25వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి 27వ తేది సాయంత్రం 4 గంటల వరకు 48 గంటలపాటు సైలెన్స్ పీరియడ్ అమల్లో ఉంటుందని తెలిపారు.ఎన్నికలు పూర్తయ్యే వరకు144 సెక్షన్ అమలులో ఉంటుందని గుంపులుగా ఉండటం, ప్రచారం చేయడం నిషిద్ధమని ఆయన స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో ప్రచారం, బల్క్ ఎస్ఎంఎస్ లు పంపడం కూడా నిషేధమని తెలిపారు. తప్పకుండా ప్రతి ఒక్కరు ఎన్నికల మార్గదర్శ కాలు పాటించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. సైలెన్స్ పీరియడ్ లో భాగంగా 25వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి 27వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు బహిరంగ సభలు, ఊరేగింపులు, సమావేశాలు నిర్వహించడం ప్రచారం చేయడం, అభ్యంతకరమైన, రాజకీయపరమైన అంశాలతో కూడిన సంక్షిప్త సందేశాలు, బల్క్ ఎస్ఎంఎస్ పంపడంపై ఎన్నికల సంఘం పటిష్టమైన నిఘా అమలు చేయనున్నట్లు తెలిపారు.సోషల్ మీడియాలో వచ్చే సందేశాలను నిశితంగా పరిశీలించడం జరుగుతుందన్నారు. సైలెన్స్ పీరియడ్ ఉత్తర్వులను ఉల్లంఘిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.48 గంటల సైలెన్స్ పీరియడ్ లో ప్రచార కార్యక్రమాలు నిర్వహణకు వచ్చిన ఇతర జిల్లాల వ్యక్తులు జిల్లాలో ఉండొద్దని ఆయన స్పష్టం చేశారు. ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి, ఎంసీసీ, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండి నిశిత పరిశీలన చేయాలని తెలిపారు. కళ్యాణ మండపాలు, హెూటళ్లు, లాడ్జిలలో విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని ఆయన సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఒపీనియన్ పోల్, ఎగ్జిట్ పోల్స్ కూడా నిషేధమని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికలు నిర్వహించే ఆయా జిల్లాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను తు.చ తప్పక పాటించాలని, రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ స్పష్టం చేశారు.

# ఎండ తీవ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 24: రానున్న రోజుల్లో ఎండల తీవ్రత పెరిగే అవకాశం ఉండడంతో ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ఎండల తీవ్రత, జాగ్రత్త చర్యలపై జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. వేసవిలో నీటిని కొద్దికొద్దిగా ఎక్కువసార్లు తీసుకోవాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థులు ఎక్కువసార్లు నీళ్లు తాగేలా చూడాలన్నారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో, అంగన్వాడీ కేంద్రాల్లో ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచాలని, కేంద్రాలకు వచ్చే వారికి ఓఆర్ఎస్ ద్రావణం అందించాలని అన్నారు. వృద్ధాశ్రమాల్లో ఉంటున్న వారికి నిమ్మరసం అందించాల్సిందిగా నిర్వాహకులకు తెలియజేయాలన్నారు. నిర్వహణ పనుల్లో భాగంగా విద్యుత్ నిలిపివేయాల్సి వస్తే ఉదయం, సాయంత్రం వేళలో మాత్రమే నిలిపివేయాలని ఎలక్ట్రిసిటీ అధికారులను ఆదేశించారు. వేసవిలో మొక్కలకు మల్చింగ్ చేసి సంరక్షించాలని సూచించారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులు సిబ్బంది జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎండలు తీవ్రంగా ఉన్న సమయంలో ప్రజలు ఏమి చేయాలో ఏమి చేయకూడదో సూచించే పోస్టర్లను జన సందోహం ఉండే ప్రాంతాల్లో అతికించాలన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఆర్టీసీ బస్సులో ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స కిట్ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎండ తీవ్రత కారణంగా మెడికల్ ఎమర్జెన్సీ ఏర్పడితే 108కి కాల్ చేయాలన్నారు. ప్రజలు ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని, మసాలా పదార్థాలు తగ్గించాలన్నారు. ఆరోగ్య సిబ్బంది ఎప్పటికప్పుడు ప్రజలకు అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని, అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా ఎండ తీవ్రత జాగ్రత్తలకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి సబిత, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు



కమాన్‌పూర్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 24: లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ మరియు రేకుర్తి కంటి హాస్పిటల్ కరీంనగర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ముత్తరం మండలం లక్కారం గ్రామంలో క్లబ్ కార్యదర్శి అబ్బు కేశవరెడ్డి సహకారంతో కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో 60 మంది పాల్గొనగా క్లబ్ డైరెక్టర్ డాక్టర్ శరణ్య మారుతి యాదవ్ , టెక్నీషియన్ ప్రభాకర్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించి 30 మందిని ఆపరేషన్ కోసం ఎంపిక చేయగా వారిని ఉచిత బస్ సౌకర్యం కల్పించి కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రికి పంపడం జరిగింది. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని , భవిష్యత్తులో మరిన్ని కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి సహకరించిన రేకుర్తి కంటి హాస్పిటల్ చైర్మన్ కొండ వేణుమూర్తి, వైస్ ఛైర్మన్ చిదుర సురేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు క్లబ్ అధ్యక్షులు మొలుమూరు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ,మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, క్లబ్ సభ్యులు పరంకుశం శ్రీనివాస చారి, ముత్తరం మాజీ ఎంపీపీ అత్తే చంద్రమౌళి, విష్ణు గౌడ్,కుమారస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు చొరవ చూపాలి

## - రాష్ట్ర అధ్యక్షుడు స్వామి



పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 24: పెద్దపలి వాహన డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని భారత వాహన డ్రైవర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుండవేన స్వామి కోరారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్ లో జరిగిన జాతీయ వాహన డ్రైవర్ల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 25 రాష్ట్రాలలో తమ సంఘం పనిచేస్తుందని, మరిన్ని రాష్ట్రాలకు చేరుకునేలా ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణాలో సైతం వాహన డ్రైవర్ల సమస్యలు, అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా కృషి చేస్తానని స్పష్టం చేశారు. సభ్యులంతా సంఘటితంగా ముందుకు సాగి హక్కుల సాధనకు ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి సురేంద్రప్రసాద్, ప్రకాశ్ కుమారసింగ్ ఆద్వర్యంలో గుండవేన స్వామిని ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి చెందిన పలువురు వాహన డ్రైవర్లు పాల్గొన్నారు.

# మన దేశ వ్యవహారాల్లో వేలు పెడుతున్నదెవరు ?

స్వాతంత్ర్యానంతరం మనం ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాం. ఇటీవల మళ్లీ అలాంటి కుయుక్తులు సాగుతున్నాయి. తాజాగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఆందోళన కలిగిస్తున్నాయి. మనదేశ అంతర్గత వ్యవహారాల్లో బైడెన్ ప్రభుత్వం జోక్యం చేసుకున్నట్లు వెల్లడయ్యింది. అదికూడా ఎన్నికల వ్యవహారంలో తలదూర్చి నిధులు కేటాయించినట్లుగా తెలుస్తోంది. ఇక్కడ ఓ విషయం గమనిస్తే..కాంగ్రెస్ నేత రాహుల్ గతంలో అమెరికాలో పర్యటించారు. ఆయన అక్కడే ఉండి మనదేశ అంతర్గత వ్యవహారాలపై అనేకం మాట్లాడారు. ఆ తరవాతే ఆదానీ గ్రూపుపై హిండెన్‌బర్గ్ నివేదిక వచ్చింది. ఇప్పుడు ట్రంప్ మరో బాంబు పేల్చారు. ఈ రెంటికీ ఏమైనా సంబంధం ఉందా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. వీటిని జాగ్రత్తగా గమనిస్తే అనుమానాలు ఉన్నట్లు రాజకీయ నిపుణులు కూడా భావిస్తున్నారు. అయితే అంతర్గ వ్యవహారాల్లో దూరి దేశాన్ని అస్థిరపరచాలన్న చీప్ ట్రిక్స్ ఆడారా అన్నది మున్ముందు తేలనుంది. భారత్, అమెరికాలు ప్రపంచంలో రెండు అతి పెద్ద ప్రజాస్వామిక దేశాలు మాత్రమే కాదు, అగ్రగామి ఆర్థిక వ్యవస్థలు కూడా. ఆర్థిక సత్తాలో ప్రథమ స్థానంలో ఉన్న అమెరికా, ఐదవ స్థానంలో ఉన్న భారత్ మధ్య సన్నిహిత సంబంధాలు ఏర్పడడం ప్రపంచానికీ అత్యంత ప్రయోజనకరంగా మారనుంది. అతిపెద్ద మార్కెట్‌గా ఉన్న భారత్‌ను అమెరికా వదులుకోవడానికి సిద్దంగా లేదు. అలాగే అనేకమంది మన మేధావులు ఇప్పుడు అమెరికన్ ఐటిని శాసిస్తున్నారు. గతంలో మోదీ పర్యటనతో భారతీయ అమెరికన్లలో ఒక రకమైన ఆత్మ స్థైర్యం, బలం ఏర్పడిందనడంలో సందేహం లేదు. అమెరికా జనాభాలో ఒక శాతంగా ఉన్న భారత అమెరికన్లు ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత బలోపేతం కావాలని కోరుకుంటున్నారు. ఈ క్రమంలో కొందరు అస్థిరపరచే చర్యలు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఇలాటి వారిపై కఠినంగా ఉండాల్సిందే. నిజానికి మనం ఏ దేశంలోనూ వేలుపెట్టే అవకాశం తెచ్చుకోం. ఇతరులు జోలికి వస్తే ఊరుకోం. ఏ దేశానికైనా పటిష్టమైన విదేశాంగ విధానం ఉండాలి. ప్రపంచ దేశాల్లో ఇదే ముఖ్యం. ఇతర దేశాలు కష్టసమయాల్లో ఉంటే ఆదుకోవాలి. అన్నార్తులను ఆదుకునే ప్రయత్నం చేయాలి. ఇరుగుపొరుగుతో ఇచ్చిపుచ్చుకునే ధోరణి ముందునుంచీ మనం పాటిస్తున్నాం. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకుంటూనే..సర్వస్వతంత్రంగా మనగలగేలా మన గత పాలకులు, ప్రస్తుత పాలకులు వ్యవహరిస్తున్నారు. గతంలో పాక్ మంత్రులు పలువురు ఇలాగే ప్రేలారు. తల్లిపాలు తాగి రొమ్ముగుద్దే రకంలో పాక్ ముందుంటుంది. ఇప్పుడు బంగ్లా తోడయ్యింది. బిబిసి కూడా అడపాదడపా తన కుట్రలను వెల్లడిస్తోంది. మొన్నటికి మొన్న మాజీ చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ ఇంటర్వ్యూలో కూడా బిబిసి అడిగిన ప్రశ్నలు దాని కుత్సిత స్వభావాన్ని బయటపెట్టాయి. ఆదానీ విషయంలో కూడా అమెరికా హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలను గర్హించాల్సిందే. దేశంలో మనం నిలదీయాల్సిన సమస్యల్లో విదేశీయులను తలదూర్చేలా చేయడం వల్ల అంతర్జాతీయంగా మనపరువును మనమే పోగొట్టుకున్న వారం అవుతాం. నిజానికిమోదీ హయాంలో ప్రపంచ దేశాల్లో భారత్‌కు లభించినంత గుర్తింపు మరే ప్రధానమంత్రి హయాంలో లభించలేదన్న విషయం ఎవరైనా గుర్తించాల్సిందే. కరోనా సమయంలో అనేక పేద దేశాలకు ఉచితంగా వ్యాక్సిన సరఫరా చేసి వారికి అండగా నిలిచారు. అలాగే టర్కీ, సిరియా భూకంప బాధితులకు అండగా నిలిచిన మన బృందాలు సహాయక చర్యల్లో పాల్గొన్నాయి. గత పదేళ్లలో మోదీ ప్రపంచంలోని దాదాపు అన్ని దేశాలలోనూ పర్యటించి భారత్‌కు అంతర్జాతీయంగా అనితరసాధ్యమైన గుర్తింపు తీసుకుని వచ్చారు. ఏదేశమేగినా మోడీ గురంచి చర్చించుకునేలా చేశారు. విదేశాగ విధానంలో మోడీ కొత్త ఒరవడిని సృష్టించారు. అగ్రరాజ్యాలైన అమెరికా, రష్యాలతోపాటు చైనాతో కూడా సత్సంబధాలు నెలకొల్పడంలో మోడీ విజయం సాధించారు. చిన్నచిన దేశాలకు ఆపన్నహస్తం అందించడం ద్వారా భారత్ వారికి అండగా నిలుస్తుందన్న భరోసా ఇచ్చారు. భారతదేశంలో విచ్ఛిన్నకర శక్తులను ఏరివేయడం, కశ్మీర్‌లో పాక్ ఉగ్రవాదానికి కళ్లెం వేయడం వెనుక ప్రపంచ దేశాల అండదండలున్నాయని,మోదీ వివిధ దేశాధినేతలతో ఏర్పర్చుకున్న సత్సంబంధాల వల్లే ఇవాళ మనకు అంతర్జాతీయ మద్దతు లభిస్తున్నదని విదేశీ వ్యవహారా లను పరిశీలించే వారెవరికైనా అర్థమవుతుంది. పాక్‌ను ఉగ్రవాద దేశంగా ప్రకటించడం, ఇస్లామిక్ దేశాలు కూడా ఆ దేశానికి మద్దతు నీయకపోవడం, అంతర్జాతీయంగా పాకిస్థాన్ ఏకాకి కావడం మొదలైన పరిణామాలు భారత్‌కు అంతర్జాతీయంగా ఉన్న పట్టును సూచిస్తున్నాయి. ముఖ్యంగా అమెరికా అండదండలు బలంగా లభించాయని స్పష్టమవుతోంది. ప్రపంచంలో మోడీ సమర్థ నేతగా ఎదగడం వల్లనే అనేక దేశాలు ఇప్పుడు భారత్‌వైపు చూస్తున్నాయి. ఈ రకమైన మద్దతు ద్వారా మనదేశ ప్రతిభ విస్తరించడమే గాకుండా ప్రపంచంలో మనకు పెద్దన్న పాత్రను కట్టబెడుతున్నాయి. ప్రధానంగా ఇస్లామిక్ టెర్రరిజంపై పోరాడుతున్న దేశంగా భారత్‌తో కలసి అనేక దేశాలు ముందుకు వస్తున్నాయి. అందులో అమెరికా కూడా ఉంది. అందుకే అమెరికాలో మోదీ పర్యటించినప్పుడల్లా ప్రపంచం ఆసక్తిగా చూస్తోంది. ఇరు దేశాల్లో గతంలో ఎన్నడూ లేనంత చెలిమి నెలకొంది. ముఖ్యంగా మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత భారత్ - అమెరికాల మధ్య సాన్నిహిత్యం మరింత పెరిగింది. భారత్, అమెరికా ప్రభుత్వాధినేతల మధ్య ఎన్నడూ లేని రీతిలో దృఢంగా వున్నాయి.ఉగ్రవాదం,ఆర్థిక అసమానతలు, రక్షణ సహకారం,ఇంటెలిజెన్స్ సమాచార పంపిణీ, పర్యావరణం, సైబర్ నేరాలు, ఇంధన భద్రత, కమ్యూనికేషన్ విప్లవం, వర్తక సంబంధాలు, పెట్టుబడులు, మార్కెట్ విస్తరణ, ఉపాధి కల్పన వంటి అనేక విషయాలపై అమెరికా భారత్‌లు ఒక స్పష్టమైన అవగాహనతో ఉన్నాయి. ఉగ్రవాదాన్ని కలిసికట్టుగా నిర్మూలించడం ఎంత ముఖ్యమో, ప్రపంచ మార్కెట్‌లో చైనా దూకుడు తగ్గించడం కూడా అంతే ముఖ్యమని ఇరు దేశాలు భావిస్తున్నాయి. అమెరికా,చైనా దేశాల మధ్య పెరుగుతున్న స్పర్థలు, వాణిజ్య పోటీ భారత్‌కు ఎంతో ఉపకరిస్తుందనడంలో సందేహం లేదు. అంతేకాక అమెరికా టెక్నాలజీ సంస్థలకు భారత్‌లో లభిస్తున్న అతి పెద్ద వినియోగ మార్కెట్, బహిరంగ డేటా వరప్రదాయినిగా కనిపిస్తోంది. టెక్నాలజీ రంగంలో వస్తున్న మార్పులను వినియోగించుకోకపోతే ఆర్థికాభివృద్ధి సాధ్యం కాదని అందరికీ తెలుసు. ఈ క్రమంలో ఎలాంటి సవాళ్లనయినా తిప్పికొట్టగలగాలి.

# ప్రీ లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలి

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, పి. నారాయణ బాబు

జయశంకర్ భూపాలపల్లి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 24: మార్చి 8 న జరిగబోయే జాతీయ లోక్ అదాలత్ కంటే ముందు ఈనెల 26 నుండి మర్చి 7 వరకు ప్రీ లోక్ అదాలత్ లు నిర్వహించడం జరుగుతుందని కక్షిదారులు రాజి మార్గంలో కేసులు పరిష్కారం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, పి. నారాయణ బాబు తెలిపారు. రాజి మార్గంలో పెద్దఎత్తున కేసులు పరిష్కారం చేసే ఉద్దేశంతో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణాల్లో లోక్ అదాలత్ లు నిర్వహించడం జరుగుతుందని జడ్జి తెలిపారు. రాజి పడదగిన అన్ని సివిల్, క్రిమినల్, వాహన ప్రమాద పరిహార కేసులు, చిట్ ఫండ్ కేసులు, వైవాహిక కేసులు, ఆస్థి తగాదాలు, అన్ని రకాల ట్రాఫిక్ కేసులు పరిష్కరించబడతాయని అన్నారు. క్షణిక ఆవేశాలకు పోయి, పగలు, పంతాలు పెంచుకొని కేసుల్లో ఇరికితే, పోలీస్ స్టేషన్లు కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని, విలువైన సమయం, మనశాంతి మరియు డబ్బు కోల్పోవాల్సి వస్తుందని జడ్జి అన్నారు. రాజి మార్గమే రాజా మార్గమని, సోదరభావంతో స్నేహపూర్వక వాతారణం లో ప్రజలు జీవించాలని వారు సూచించారు .





కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 24: రాష్ట్రంలో ఒక్క హత్య అనేక అనుమానాలకు తావిస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టులో మాజీ సీఎం కేసీఆర్ అవినీతికి పాల్పడ్డారంటూ కోర్టును ఆశ్రయించిన రాజ లింగ మూర్తి.. నడిరోడ్డుపై అత్యంత కిరాతకంగా హత్యకు గురయ్యారు. అదే కేసీఆర్ పై పిటిషన్ వేయకపోతే.. ఈ వ్యక్తి హత్య ఇంతగా సంచలనం అయ్యేది కాదు. కానీ.. కీలకమైన కేసు వేసిన వ్యక్తి కావడం.. హత్య తర్వాత కేసును నీరు గార్చేందుకు పెద్ద తలలంతా ఏకం కావడం అనేక అనుమానాలకు కారణం అవుతుంది. రేణిగుట్ల కుటుంబాన్ని అడ్డుగా పెట్టుకుని అనేక శక్తులు ఏకమయ్యాయని భూపాలపల్లిలో గట్టిగానే ప్రచారం సాగుతోంది. ముఖ్యంగా సాక్షాదారాలను ధ్వంసం చేసి రెండు గంటల్లో క్లోజ్ చేసేలా ఉండాలని బహిరంగానే ఓ నేత మాట్లాడడంతో కేసులో పెద్దల ప్రమేయంపై అనుమానాలు బలపడుతున్నాయి. ఈ కేసులో ఓ సామాజిక వర్గం వారంతా కలిసి హత్యకు కుట్రలు చేశారా అనే విమర్శలూ బలపడుతున్నాయి. ఆ ప్రాంతంలోని అనేక భూముల రిజిస్ట్రేషన్లకు అడ్డుగా వస్తున్నాయనే కారణంగా.. అందరి కళ్లలో ఆనందం కోసమే ఈ పని చేశామంటూ వ్యాఖ్యానించడం సంచలనం రేపుతోంది. హత్య తర్వాతా నెమ్మదిగా ఒక్కో విషయం వెలుగులోకి వస్తున్నాయి. వాటిలో.. తొలుత 6 గుంటల భూమి కోసం హత్య జరిగిందని అంతా భావించారు. కానీ.. రోజుల గడుస్తున్న కొద్ది.. ఈ హత్యకు 50 కోట్ల ప్రభుత్వ భూమి కారణం అనే వార్తలు సంచలనం రేపుతున్నాయి. దీంతో.. ఈ కేసును తవ్వేకొద్ది ఇంకా ఎన్ని భయంకర నిజాలు భయటపడనున్నాయో.? లోకల్ పోలీసులు కాకుండా ప్రత్యేక బృందాల ద్వారా దర్యాప్తు చేయించాలంటూ డిమాండ్లు వినిపిస్తున్నాయి.ఈ కేసు విచారణ నిస్పక్షపాతంగా సాగితే తప్పా.. ఈ నిజాలు భయటపడే అవకాశాలే లేవని అంటున్నారు. జిల్లా ఎస్పీ ఆఫీస్ ముందే కత్తులతో దాడి చేస్తే , స్ట్రీట్ లైట్స్ వెలగకుండా ఉంటాయా అని ప్రశ్నిస్తున్నారు. పైగా నిందితులు లొంగిపోయి.. 18 గంటలైన ఇప్పటి వరకు కత్తిని గుర్తించలేకపోవడాన్ని బట్టి గతంలో అధికారంలోని గట్టి నాయకుల హస్తం ఉందని అనుమానిస్తున్నారు. పోలీసులకు తెలిసే ఇదంతా జరిగిందనే అరోపణలు గుప్పుమంటున్నాయి. ప్రతి హెడ్ క్వాటర్ ముందు గార్డ్ ఉంటారు. భూపాలపల్లి లాంటి మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతం అయిన ఎస్పీ ఆఫీస్ ముందు మాత్రం ఆ రోజు గార్డు ఎందుకు లేడని అనేక ఎకరాల భూమి ఉండేది. సీలింగ్ లో ప్రభుత్వం ఆ భూములన్నింటిని స్వాధీనం చేసుకుంది. అందులో భూపాల పల్లిలో 19 ఎకరాలను ప్రభుత్వం అధికంగా తీసుకుందని ఆ భూమి ప్రధాన రోడ్డుకు వచ్చేలా ఇవ్వాలని.. ముత్యంరావు వారసుడు గొనే వెంకట వంశీ కృష్ణ రావు అధికారులకు వినతి పత్రాలు ఇచ్చారు.కొంపల్లి రెవెన్యూ పరిధిలోని ఫారెస్ట్ భూములకు, భూపాలపల్లిలోని సర్వే నెంబర్ 324 లోని భూములకు మధ్య భూమి కావడం. ఈ గ్యాబ్ ల్యాండ్ ప్రభుత్వానికి చెందాల్సింది చెందకుండా ప్రయివేట్ వారికి రిజిస్టర్ చేయడంపై రాజలింగ మూర్తి ఫైట్ చేశారు. ఫారెస్ట్ భూమిని ఎలా ఇస్తారని ఫారెస్ట్ అధికారులు అడ్డం తిరిగారు. దీని పైనే మృతుడు అధికారుల పైన కూడా పిర్యాదు చేశారు. ఇరు పార్టీల మధ్య కేసులు పెట్టుకున్నారు. రాజలింగం పైన రౌడీ షీట్ ఓపెన్ చేయించడంలో వంశీ కృష్ణ కేసులే కీలకంగా మారాయి. తాజాగా కాంగ్రెస్ సర్కార్ వచ్చిన తర్వాత మళ్లీ ఫైల్ లో కదలికలు వచ్చాయి. దీన్ని అడ్డుకునేందుకు రాజలింగం ఫైట్ కొనసాగించారు. ఇదే భూపాలపల్లిలో ధరణి వచ్చిన తర్వాత 800 ఎకరాలు ఓ ముస్లిం కుటుంబం పేరు మీద నమోదవుతుంది. ఇలా భూస్వాములు వారసత్వం అంటూ ప్రభుత్వం స్వాదీనం చేసుకున్న తర్వాత రాజకీయ నేతల అండదండలతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. భూపాలపల్లి, ములుగు జిల్లాలో ఈ దందా కామన్ గా మారిపోయింది. ఎవరైన ప్రశ్నిస్తే కేసులు పెట్టడం ఇక్కడ కామన్ అంటున్నారు. ఇప్పుడు ఏకంగా హత్యకు గురవ్వడంతో ఈ భాగోతాలన్ని భయటపడుతున్నాయి.



పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 24: భూముల సర్వే సరిహద్దు రికార్డుల నిర్వహణ పటిష్టంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లాలోని సర్వేయర్ల కు నూతనంగా 8 ల్యాప్ టాప్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ సర్వేయర్లు పని తీరు మెరుగు పర్చుకోవాలని, వారి నాణ్యమైన పనితీరుకు దోహదపడే విధంగా నూతనం గా అందించిన 8ల్యాప్ టాప్‌లను వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్ శ్రీనివాసులు, సర్వేయ ర్లు అనిల్, సునీల్, నరేష్, శ్రీనివాస్ కృష్ణప్రియ ,రాధిక, రాజశేఖర్, చారి ,రఘుపతి , సాయి చరణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తాం

**- జిల్లా కలెక్టర్, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం**
**- ఇళ్ల స్థలాల అంశం ప్రాసెస్ లో ఉంది..**
**- గ్రీవెన్స్ కు మీడియాను అనుమతిస్తాం..**
**- అదనపు కలెక్టర్ పిన్ రెడ్డి శ్రీనివాసరెడ్డి**
**- టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మ జిల్లా కమిటీ వినతి**



ఖమ్మం, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 24: జర్నలిస్టుల సమస్యలను జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ దృష్టికి తీసుకెళ్లి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చూస్తానని అదనపు కలెక్టర్ పిన్ రెడ్డి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశం ప్రాసెస్ లో ఉందని, దీనిపై ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిశాక కలెక్టర్ గారి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కు సోమవారం వినతి పత్రం సమర్పించారు. ఇవీ సమస్యలు: ఇండ్ల స్థలాల విషయంలో సర్కారు ప్రత్యేక చొరవ చూపాలని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పల్లా కొండల్ రావు, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి కోరారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సర్కారు రీవ్యూ పిటిషన్ వేసి సమస్య సానుకూలంగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే కొత్త విధానం ద్వారా ఇండ్లస్థలాలు ఇవ్వాలన్నారు. కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టి, ఉద్యోగుల మాదిరిగా అమలుచేయాలని కోరారు. జర్నలిస్తుల కంట్రిబ్యూషన్ ను ప్రభుత్వమే భరించాలన్నారు. ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో అమలయ్యేలా చొరవ తీసుకోవాలని కోరారు. కొత్త అక్రిడిటేషన్ కార్డులను అందజేయడంలో మీడియా అకాడమీ విఫలమైందన్నారు. ఇప్పటికే రెండుసార్లు వాయిదా వేసిందని, వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త కార్డులివ్వాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలుచేయాలని కోరారు. రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులను అరికట్టాలని, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ప్రత్యేక రక్షణ చట్టాన్ని తేవాలని విజ్ఞప్తి చేశారు. మహిళా జర్నలిస్టులకు పనిచేసే కార్యాలయం నుంచి ఇంటి వరకు రాత్రి పూట రవాణా సదుపాయం కల్పించాలన్నారు. అర్హత ఉన్న చిన్న, మధ్య తరహా పత్రికలు ఎంపానెల్మెంట్లో చేర్చాలని కోరారు. ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీజా గ్రీవెన్స్ కు ఎలక్ట్రానిక్ మీడియాను అనుమతించక పోవడాన్ని ఆక్షేపించారు. ప్రజా ప్రభుత్వానికి తలవంపులు తెచ్చే ఈ పద్ధతి మార్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల దయనీయ స్థితులను దృష్టిలో పెట్టుకుని వెంటనే సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వానికి సిఫారసు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదనపు కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, మోహన్ రావు, బాలకృష్ణ, సహాయ కార్యదర్శులు జక్కంపూడి కృష్ణ, నాగుల్ మీరా, నాయకులు పారుపల్లి కృష్ణారావు, బంకా వెంకటేష్, వీసారపు అంజయ్య, చేబ్రోలు నారాయణ, జర్నలిస్టులు ఎస్ కే సుభాను, ఉపేందర్, ధనాలకోట రవికుమార్, వేలాద్రి, ఎల్. వీరారెడ్డి, ఇరుగు వెంకటేశ్వర్లు, పడిశాల మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి అథ్లెటిక్స్ క్రీడాకారుడికి నేతాజీ వాకర్స్ చేయూత



మణుగూరు, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 24: జాతీయ స్థాయి అథ్లెటిక్ క్రీడాకారుడు అపక సతీష్ కు మణుగూరు నేతాజీ వాకర్స్ ఆర్థికంగా రూ.10వేలు చేయూత అందించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దుమ్ముగూడెం మండలం, మారాయిగూడెం గ్రామానికి చెందిన అపక సతీష్ రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాల్గొని ప్రతిభ కనబరిచారు. గత నెల జనవరి కేరళ కున్నాంకులంలో నిర్వహించిన అల్ ఇండియా సీనియర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 100, 200 మీటర్ల రన్నింగ్ విభాగాల్లో గోల్డ్, లాంగ్ జంప్ విభాగంలో బ్రాంజ్ పతకాలు సాధించాడు. ప్రస్తుతం బెంగుళూరులో జరిగే ఏసియా జాతీయ అథ్లెటిక్ క్రీడల్లో పాల్గొనేందుకు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం నేతాజీ వాకర్స్ టీమ్ దృష్టికి రావడంతో వారు వెంటనే స్పందించి మణుగూరు లోని హీరో షో రూమ్ లోని భాస్కర్ రెడ్డి, రావులపల్లి రామూర్తి సారధ్యంలో సోమవారం రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా నేతాజీ వాకర్స్ మాట్లాడుతూ అథ్లెటిక్స్ జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి భద్రాద్రి జిల్లాకు, ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు నేతాజీ వాకర్స్ ఎన్ విజయ భాస్కరరెడ్డి, రావులపల్లి రామమూర్తి, తాళ్లపల్లి యాదగిరి గౌడ్, సామ శ్రీనివాస రెడ్డి, కటకం సతీష్, వడ్డాణం రమేష్, మైత్రి శంకర్ రెడ్డి, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, వాగబోయిన నాగేశ్వరరావు, కొరిమిల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థికి మాదిగల మద్దతు



పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 24: కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మాదిగల మద్దతు ఉంటుందని మాదిగ మిత్ర మండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటగిరి పాపయ్య అన్నారు. సోమవారం ఆయన స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురితో కలిసి మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు మేరకు మాదిగలకు రిజర్వేషన్లు కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి మద్దతుగా కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మాదిగల వర్గీకరణకు 9 శాతం చేసినందుకు కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా తాము ఉన్నామని తెలిపారు. మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ రావాలని మందకృష్ణ మాదిగ విజ్ఞప్తి పరిగణంలోకి తీసుకొని చట్టపరంగా న్యాయం చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటుతో పట్టభద్రులు గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది ఇరుగురాల సంతోష్, అరికిల్ల లక్ష్మణ్, తదితులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వం కాదు...ప్రజా దోపిడి ప్రభుత్వం : మాధవరం కృష్ణారావు



కూకట్పల్లి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 24: అబద్దాల హామీలు ఇచ్చి, తప్పుడు ప్రచారాలతో సీఎం అయిన రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేసిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని సర్వనాశనం అయిందని అందుకే ప్రజలు కెసిఆర్ ప్రభుత్వం మళ్ళీ రావాలని బిఆర్ఎస్ లో చేరుతున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్ పల్లి నియోజక వర్గంలోని బాలనగర్ డివిజన్లో గిరి సాగర్ రాజు సాగర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు మధు ఆధ్వర్యంలో వందమంది యువకులు టిఆర్ఎస్ పార్టీలో చేరారు. యువకులందరికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గులాబీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధిలో అగ్రగామిగా నిలిచిందని, కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన 14 నెలల్లో నియోజకవర్గానికి మొండిచేయ్యే చూపిందని ఎమ్మెల్యే అన్నారు. సంక్షేమ పథకాలు అందిస్తామని మహిళలకు రెండు వేల ఐదు వందలు, పెన్షన్లు 4వెలు రూపాయలు అందిస్తామని తప్పుడు వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలకు బుద్ధి చెప్పే రోజులు ముందున్నాయని అందుకే కాంగ్రెస్ పార్టీ యువకుల కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మధు మాట్లాడుతూ ఏదో జరుగుతు ంది కాంగ్రెస్ ఎంతో అభివృధి చేస్తారని ఊహించమని కానీ మాటలకే పరిమితమయ్యారు తప్ప కాంగ్రెస్ పార్టీ అభివృధి చేయలేదని తేలిపోయిందని అందుకే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ లో చేరమని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృధి చెందాలంటే కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని మధు అన్నారు.

# మంథనిలో ఘనంగా దుద్దిళ్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలు

**-రక్తదానం చేసిన యువకులు**



మంథని, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 24: మంథని పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్ ల ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మంథని అంబేద్కర్ చౌరస్తాలో భారీ కేకును ఏర్పాటు చేసి కేక్ కటింగ్ చేసి శ్రీను బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు ముద్దుల తనయుడుగా, తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తమ్ముడుగా శ్రీను బాబు మంథని నియోజకవర్గం లో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాడాన్నారు., మంథని నియోజకవర్గ ప్రజలను ఒక బాధ్యతగల చిన్న కొడుకుగా అనుక్షణం కంటికి రెప్పలా కాపాడుకుంటూబిఈ ప్రాంత యువతకు ఆదర్శంగా నిలుస్తూన్నాడని కొనియాడారు.తండ్రి ఆశయాలకోసం మంథని నియోజకవర్గ ప్రాంత ప్రలకు అన్నగారితో పాటు నేను సహితం అంటూ..ప్రజాసేవలో ఉంటున్నాడని అన్నారు.రాత్రనకా.. పగలనకా ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటున్న దుద్దిళ్ల శ్రీను బాబు కి జన్మదిన శుభకాంక్షలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, నాయకులు ఒడ్నాల శ్రీనివాస్, గోటికార్ కిషన్ జి, ఆకుల కిరణ్, కుదుదుల వెంకన్న, పేరవేణ లింగయ్య యాదవ్, మంతెన సత్యం, ఆరెల్లి కిరణ్ గౌడ్, బండారి ప్రసాద్, రామ్ రాజశేఖర్, మంతెన శ్రీనివాస్, మహిళా నాయకురాల్లు ఒడ్నాల ప్రవళిక, శ్రీరాంబట్ల సంతోషిని, ఆయేషా ఆరిఫ్ లతోపాటు పలువురు కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అఖిలభారత పద్మశాలి మహాసభను జయప్రదం చేయండి

**మాచర్ల రామచంద్రరావు**

మణుగూరు, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 24: హైదరాబాదులో మార్చి 9న జరిగే 17వ అఖిలభారత పద్మశాలి మహాసభ ను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల రామచంద్రరావు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని పద్మశాలి సంఘ భవనంలో దుస్సా సమ్మయ్య ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలి కుల బంధువులందరూ ఐక్యతతో ఉంటూ.. మన హక్కులను కాపాడుకోవాలన్నారు. చట్ట సభలలో కూడా మనం ఉండాలని, రాజకీయంగా ఎదగాలని సూచించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలకు అనుగుణంగా యువ తరం బాపూజీ అడుగుజాడల్లో నడవాలని తెలిపారు. మార్చి నెల 9న జరిగే మహాసభకు సంబంధించి భారీగా కుల బాంధవులు తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం పద్మశాలీలకు అందుతున్న ప్రభుత్వ పథకాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల ప్రధాన కార్యదర్శి కోటా శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మహేశ్వర రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్ర నాగరాజు, చీఫ్ అడ్వైజర్ గుండ్ల వెంకటేశ్వరావు (జి వి), సందా సత్యనారాయణ, చిలకా వెంకట్రామయ్య, కొరివి బసవయ్య, ఎనగాల వెంకన్న, సిరిపురం కోటేశ్వరరావు, తాటి సత్యనారాయణ, జాగరపు కనకయ్య, ఎర్రం రత్నాకర్, కానూరి రామకృష్ణారావు, కొంగర ఏడుకొండలు, దాసరి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

యదార్థవాది తెలుగు దినపత్రిక
మంగళవారం 25-02- 2025

# ఒకేసారి రెండు భాషాల్లో తొలి భారతీయ సినిమా

## యశ్‌కు మరో రికార్డు

కేజీఎఫ్ ఫ్రాంఛైజీ తర్వాత కన్నడ స్టార్ హీరో యశ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ టాక్సిక్. పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ గీతు మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. ట్యాగ్‌లైన్‌తో వస్తోన్న ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్‌పై వెంకట్ కే నారాయణ తెరకెక్కిస్తున్నారు. యశ్ 19వ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త అభిమానులు, మూవీ లవర్స్‌ను ఫుల్ ఖుషీ చేస్తోంది. ఈ మూవీని ఒకేసారి రెండు భాషల్లో షూట్ చేయనున్నారు. టాక్సిక్‌ను కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో చిత్రీకరించనున్నారు. భారీ స్థాయిలో ఒకేసారి రెండు భాషల్లో తెరకెక్కుతున్న ఇండియన్ మూవీగా నిలువనుంది టాక్సిక్. యశ్ ఇమేజ్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ చిత్రాన్ని హిందీ, తెలుగు, తమిళం, మలయాళం భాషల్లో డబ్బింగ్ చేయనున్నట్టు ప్రకటించారు మేకర్స్. ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. లేడీ సూపర్ స్టార్ నయనతార, బాలీవుడ్ నటి హ్యూమా ఖురేషి, తారా సుటారియా కీలక పాత్రలు పోషిస్తున్నారు. బ్రదర్-సిస్టర్ కథతో 1970స్ గోవా, కర్ణాటక బ్యాక్ డ్రాప్‌లో ఈ సినిమా సాగనుందని ఇన్‌సైడ్ టాక్. కేజీఎఫ్ ఫ్రాంఛైజీ లాంటి గ్లోబల్ బ్లాక్ బస్టర్ ప్రాజెక్టు తర్వాత యశ్ కాంపౌండ్



నుంచి వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే నెలకొన్నాయి. ఇప్పటికే మేకర్స్ వింటేజ్ టాక్సీ, రౌండప్ క్యాప్ పెట్టుకున్న యశ్ ప్రీ లుక్ విడుదల చేయగా సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది.

# ఇలాంటి అవకాశాలు ఒక్కసారే వస్తాయి

మిల్కీ బ్యూటీ తమన్నా ఒకానొక సమయంలో టాలీవుడ్‌ను ఏలింది. వరుసగా సినిమాలు చేసి మంచి క్రేజ్ తెచ్చుకుంది ఈ అమ్మడు. తెలుగులో దాదాపు స్టార్ హీరోలందరి సరసన సినిమాలు చేసింది. శ్రీ సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన ఈ చిన్నది.. హ్యాపీడేస్ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ సినిమా తర్వాత తెలుగులో బిజీగా మారిపోయింది. తమన్నా ప్రస్తుతం తెలుగులో సినిమాలు తగ్గించింది. హిందీ మీద ఎక్కువ ఫోకస్ పెట్టింది ఈ చిన్నది. తెలుగులో చివరిగా చిరంజీవి హీరోగా నటించిన భోళాశంకర్ సినిమాలో చేసింది. ఈ సినిమా డిజాస్టర్ గా నిలిచింది. ఇదిలా ఉంటే తమన్నా త్వరలోనే పెళ్లి పీటలెక్కనుందని వార్తలు వినిపిస్తున్నాయి. బాలీవుడ్ నటుడు విజయ్ వర్మతో రిలేషన్ లో ఉంది ఈ బ్యూటీ. ఇటీవల స్పెషల్ సాంగ్స్ లోనూ నటిస్తూ ఆకట్టుకుంటుందో. రీసెంట్ గా విడుదలైన 'స్త్రీ 2' చిత్రంలో తమన్నా స్పెషల్ సాంగ్ సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఓ వైపు సినిమాలు ,ఆరో వైపు స్పెషల్ సాంగ్స్ చేస్తూ ఆకట్టుకుంటుంది ఈ అమ్మడు. ప్రస్తుతం తెలుగులో ఓదెల అనే సినిమా చేస్తుంది. తాజాగా తమన్నా చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. జీవితంలో ఒక్కసారే ఇలాంటి సినిమాల్లో నటించే అవకాశం వస్తుంది. కాశీలో ఈ చిత్రం



ప్రారంభించిన నాటి నుంచి ఇందులో మ్యాజిక్ ఉందనే భావన కలిగింది. మేము ఏదైతే మ్యాజిక్ ఫీలయ్యామో ఆడియన్స్ కూడా అదే ఫీలవుతారని ఆశిస్తున్నా అని తమన్నా తెలిపింది.

# రాజాసాబ్‌లో నా పాత్ర ఎంతో స్పెషల్

## ప్రభాస్‌కు నేను పెద్ద ఫ్యాన్ : మాళవిక మోహనన్



కొత్త పరిశ్రమ, కొత్త భాష అనగానే కాస్త కంగారు పడ్డా. అయితే.. నిదానంగా అలవాటు పడ్డా. కొత్త నగరంలో కొత్త సంస్కృతిని ఆకళింపు చేసుకున్నా. ముఖ్యంగా తెలుగు భాషపై ఇష్టం, ఆసక్తి రెండూ పెరిగాయి. ఆ పదాలు పలికే విధానం, శబ్ధం నాకు నచ్చాయి.' అంటున్నది కేరళ కుట్టి మాళవిక మోహనన్. రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో ప్రభాస్ 'ది రాజాసాబ్' గురించి ఆమె మాట్లాడింది. అందులో తన పాత్ర గురించీ, అనుభవాల గురించి ఆసక్తికరంగా వెల్లడించింది. "ది రాజాసాబ్' హారర్ కామెడీ మూవీ. ఇప్పటివరకూ నేను చేయని జోనర్. చాలా సినిమాల్లో హీరో పాత్ర ఎదిగే కొద్దీ స్త్రీ పాత్ర తగ్గిపోతూవుంటుంది. కానీ 'ది రాజాసాబ్'లో అలాకాదు. ఇందులో ఆద్యంతం నా పాత్ర బలమైనదే. అద్భుతమైన సన్నివేశాల్లో నటించాను. 'బాహుబలి' నుంచి ప్రభాస్‌కి నేను పెద్ద ఫ్యాన్. ఆయనతో కలిసి పనిచేయాలని కలలు కన్నా. సెట్‌లో ఆయన్ను చూసి ఆశ్చర్యపోయా. అంతపెద్ద స్టార్ చాలా నార్మల్‌గా ఉంటారు. సపోర్టివ్ కూడా. ఆయన ఉన్న ప్రదేశాన్నంతా కంఫర్టబుల్‌గా మార్చేస్తారు. మనతో సరదాగా గడుపుతారు. సెట్‌లో ఉన్న టీమ్ మొత్తానికీ మంచి ఫుడ్‌ని పంపిస్తారు. దగ్గరుండి బిర్యాని తినిపిస్తారు.. కామెడీ టైమింగ్‌తో నవ్విస్తారు. నిజంగా ప్రభాస్ చాలా స్వీట్.' అంటూ తెగ పొగిడేసింది మాళవిక మోహనన్.



# ఢిల్లీలో రామ్‌చరణ్ షూటింగ్

## బర్త్‌డే సందర్భంగా టీజర్‌కు ప్లాన్



రామ్‌చరణ్ దర్శకుడు బుచ్చిబాబు సానా కలయికలో ఓ స్పోర్ట్స్ డ్రామా సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. జాన్వీ కపూర్ కథానాయిక. శివ రాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా తాజాగా హైదరాబాద్‌లో ఓ కీలక షెడ్యూల్ పూర్తి చేసుకున్నట్లు తెలిసింది. దీనిలో భాగంగా చరణ దివ్యేందులపై క్రికెట్ నేపథ్య సన్నివేశాలు తెరకెక్కించారు. కాగా, తదుపరి షెడ్యూల్ మార్చి తొలి వారం నుంచి ఢిల్లీలో మొదలు కానుందని సమాచారం. ఆ షెడ్యూల్‌లో రామ్‌చరణ్‌తో పాటు ప్రధాన తారాగణంపై కుస్తీ నేపథ్య సన్నివేశాలు చిత్రీకరించనున్నట్లు తెలుస్తోంది. కథ పరంగా ఈ సినిమాలో క్రికెట్, కుస్తీతోపాటు మరికొన్ని ఆటలకు ప్రాధాన్యముంది. చరణ్ దీంట్లో అందర్నీ ఆశ్చర్యపరిచేలా ఓ కొత్త క్యారెక్టరైజేషన్‌లో కనిపించనున్నారు. ఈ సినిమాకు 'పెద్ది' అనే పేరుతో పాటు మరో రెండు టైటిల్స్ పరిశీలనలో ఉన్నాయని తెలుస్తోంది. మార్చి 27న రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా టైటిల్ టీజర్ విడుదలయ్యే అవకాశముంది. ఈ చిత్రానికి రెహమాన్ సంగీత దర్శకుడిగా, రత్నవేలు సినిమాటోగ్రాఫర్‌గా పని చేస్తున్నారు.

# వారే నా బెస్ట్ హీరోయిన్స్ : సమంత



ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో బెస్ట్ హీరోయిన్ ఎవరో సమంత తెలిపారు. పార్వతీ తిరువోతు (ఉల్లొళుక్కు), సాయి పల్లవి (అమరన్), నజ్రియా (సూక్ష్మదర్శిని), అలియా భట్ (జిగ్రా), అనన్య పాండే (సీటీఆర్ఎల్), దివ్య ప్రభ (ఆల్ వి ఇమాజిన్ యాజ్ లైట్). వీరంతా రాక్‌స్టార్స్. ఇంకెవరినైనా మర్చిపోయి ఉంటే మరో వీడియో చేసి చెబుతా అని సరదాగా సంభాషించారు. "నెగెటివ్ ఆలోచనలను అధిగమించడానికి ప్రత్యేకంగా చేసేదేమీ లేదని, రెగ్యులర్‌గా చేసే మెడిటేషన్ తదితర వాటి వల్ల నెగెటివిటీ దూరం అవుతుందనుకుంటున్నా" అని తెలిపారు. ఇటీవల కొన్ని రోజులు ఫోన్‌కు దూరంగా ఉన్నా. మొబైల్ లేకపోవడంతో మరో ప్రపంచంలో ఉన్నట్టు అనిపించింది. దానికి ఎంతగా అడిక్ట్ అయ్యామో అర్థమైంది" అని సమంత అన్నారు. ప్రస్తుతం సమంత 'రక్త్ బ్రహ్మాండ్: ది బ్లడీ కింగ్‌డమ్'లో నటిస్తున్నారు. 'తుంబాడ్' ఫేమ్ రాహి అనిల్ బార్వే దర్శకత్వం వహిస్తున్నారు. తన నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్‌లో 'మా ఇంటి బంగారం' చిత్రాన్ని గత సంవత్సరం ప్రకటించారు. ఇప్పటిదాకా దానిపై మరో అప్‌డేట్ రాలేదు.



# ప్రశాంత్‌నీల్ డైరెక్షన్‌లో ఊర్వశీ రౌతేలా ప్రత్యేక పాత్ర

## మొన్న బాబాయ్.. నేడు అబ్బాయ్‌తో నటన

గత కొద్ది రోజులుగా బాలీవుడ్ భామ ఊర్వశీ రౌతేలా పేరు మీడియాలో మారు మ్రోగిపోతోంది. నిజానికి ఊర్వశీ రౌతేలా టాలీవుడ్ లోకి 2023లో అడుగు పెట్టిన ఏడాదే 'వాల్తేర్ వీరయ్య'తో పాటు 'ఏజెంట్', 'బ్రో' , 'స్కంద' మూవీస్ లో స్పెషల్ సాంగ్ లో నర్తించి భారీ ఎత్తున సందడి చేసేసింది. అయితే అప్పటికే ఆమె 'బ్లాక్ రోజ్' అనే ద్విభాషా చిత్రం (తెలుగు, హిందీ)లో హీరోయిన్ గా నటించింది కానీ అదింకా విడుదలకు నోచుకోలేదు. ఇక బాలకృష్ణ సరసన ఏ ముహూర్తాన ఊర్వశీ రౌతేలా 'డాకు మహరాజ్'లో నటించిందో కానీ ఆమె ప్రతి కదలిక అందరి దృష్టినీ విశేషంగా ఆకర్షించింది. ఆమెతో కలిసి బాలకృష్ణ వేసి స్టెప్పులు సోషల్ మీడియాలో పాజిటివ్ గానూ నెగెటివ్ గానూ కూడా వైరల్ అయ్యాయి. దానికి తోడు ఇటీవల ఈ సినిమా నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కాగానే... ఆమె సన్నివేశాలను, పాటను తొలగించారనే ప్రచారం జరిగిపోయింది. కానీ అందులో నిజం లేదని తెలిసింది. అయితే... ఓటీటీలో వివిధ భాషల్లో స్ట్రీమింగ్ కాగానే ప్రేక్షకులు బ్రహ్మ రథం పట్టేస్తున్నారు. ఇది చాలదన్నట్టుగా ఇప్పుడు ఈ అందాల ముద్దుగుమ్మ జూనియర్ ఎన్టీఆర్- ప్రశాంత్ నీల్ మూవీలోనూ ఓ కీలక పాత్ర పోషించబోతోందనే వార్త ఫిల్మ్ సర్కిల్స్ లో చక్కర్లు కొడుతోంది. ఇటీవలే ఈ సినిమా షూటింగ్ ను దర్శకుడు ప్రశాంత్ నీల్ మొదలెట్టాడు. అందులో ఊర్వశీ నటిస్తోందని, వచ్చే షెడ్యూల్ లో ఆమె జాయిన్ అవుతుందని అంటున్నారు. ప్రస్తుతం రామోజీ ఫిల్మ్ సిటీలో ఓల్డ్ కోల్ కతా బ్యాక్ డ్రాప్ లో కొన్ని సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఈ పీరియాడిక్ యాక్షన్ మాస్ మూవీలో ఎన్టీయార్ సరసన రుక్మిణీ వసంత్ నటిస్తోంది. అలానే మలయాళ స్టార్ హీరో టొవినో థామస్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. వచ్చే యేడాది జనవరి 9న రాబోతున్న ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. విశేషం ఏమంటే... 'వాల్తేర్ వీరయ్య, డాకు మహారాజ్' తర్వాత ఊర్వశీ రౌతేలాకు ఇది మూడో సంక్రాంతి మూవీ అవుతుంది.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.